జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | శుక్రవారం 1 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 278 | పేజీలు : 8 వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

# హిందూ ధర్మ పరిరక్షణ అందరి బాధ్యత

## ఆర్ఎస్ఎస్ క్షేత్ర సేవా ప్రముఖ్ ఎక్క చంద్రశేఖర్

## చేవెళ్లలో భక్తిశ్రద్ధలతో హిందూ సమ్మేళనం




**చేవెళ్ల, ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి):** హిందూ ధర్మం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ప్రతి హిందువు బాధ్యత అని ఆర్ఎస్ఎస్ క్షేత్ర సేవా ప్రముఖ్ ఎక్క చంద్రశేఖర్ అన్నారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో బుధవారం నిర్వహించిన హిందూ సమ్మేళనం భక్తిశ్రద్ధలతో, ఉత్సాహ భరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి వేదాంత గీత ఫౌండేషన్ (నంద్యాల) సభ్యులు అభినవ శంకరానంద స్వామి ముఖ్య అతిథిగా హాజరై ఆధ్యాత్మిక ప్రసంగంతో భక్తులను ఆకట్టుకున్నారు. ప్రధాన వక్తగా పాల్గొన్న ఎక్క చంద్రశేఖర్ సమాజ నిర్మాణంలో హిందూ సమాజం పాత్రపై వివరించారు. మహిళా వక్తగా సరస్వతీ శిశు మందిర్ సంభాగ్ సమితి సభ్యురాలు శారదా దయానిధి మహిళల పాత్ర, కుటుంబ విలువల ప్రాధాన్యతపై ప్రసంగించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆధునిక కాలంలో పాశ్చాత్య ప్రభావాల మధ్య మన సంప్రదాయాలను కాపాడుకోవడం అత్యంత అవసరమన్నారు. సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం పెంపొందించుకోవాలని, భిన్నత్వంలో ఏకత్వం అనే భారతీయ సంస్కృతి ప్రత్యేకతను నిలబెట్టాలని సూచించారు. యువతలో సనాతన ధర్మంపై అవగాహన పెంపొందించడంతో పాటు దేశభక్తి భావం, నైతిక విలువలు బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. కుటుంబ వ్యవస్థ బలంగా ఉంటేనే సమాజం బలపడుతుందని, ప్రతి ఒక్కరు తమ బాధ్యతలను నిర్వర్తిస్తూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ సమ్మేళనంలో భక్తిగీతాలు, ధార్మిక నినాదాలు కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని నింపాయి. స్థానిక భక్తులు, యువకులు, మహిళలు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నిర్వాహకులు కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# కూకట్ పల్లి సర్వే నెంబరుతో ఖానామెట్ చెరువు కబ్జా

కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ సీపీఐ ఆందోళన

కబ్జాల నుండి కాపాడకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్న సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు

అధికారుల నిర్లక్ష్యంపై టి.రామకృష్ణ మండిపాటు



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి మండల పరిధిలోని ఖానామెట్ చెరువును కొంతమంది బిల్డర్లు కబ్జా చేసి దానికి కూకట్ పల్లి సర్వే నెంబరు జత చేసి చెరువులు కబ్జా చేసి అక్రమ నిర్మాణం చేస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు, టి.రామకృష్ణ డిమాండ్ చేశారు. శేరిలింగంపల్లి లోని భూములకు కోట్ల రూపాయల విలువ ఉండడంతో అక్రమ కబ్జాదారులు ఇట్టి భూములపై కన్ను వేసి లేని సర్వే నెంబర్లను సృష్టించి చెరువులను నాలాలను కుంటలను కనుమరుగు చేసి వేలకోట్ల రూపాయలను అర్జిస్తున్నా.. ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్నా అధికారులు నిమ్మకు నేరెత్తినట్టు వ్యవహరించడం ఏమిటని వారు నిలదీశారు. ఖమ్మం జిల్లా వెలగమట్లలో మన హైదరాబాదులో పేదలు నిర్మాణం చేసుకున్న పూరి గుడిసెలను రాత్రికి రాత్రే కూల్చేసిన హైడ్రా అధికారులు ధనవంతులు నిర్మాణం చేస్తే ఇండ్లు కనబడడం లేదా అని వారు ప్రశ్నించారు. హైడ్రాకు చిత్తశుద్ధి ఉంటే అక్రమ కబ్జాదారులపై కొరడా జులిపించి తక్షణమే కూల్చివేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని లేకపోతే వారితో హైడ్రా



కుమ్మక్ అయిందని ప్రజలు నమ్మే అవకాశాలు ఉన్నాయని అన్నారు. చిత్తశుద్ధి నిరూపించుకోవడానికి అయినా హైడ్రాధికారులు ఈ అక్రమ కబ్జాదారులపై కేసులు పెట్టి అరెస్టులు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ అక్రమ కద్యాదారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అలాగే హైడ్రాధికారులను కలిసి అప్పటికి చర్యలు తీసుకోకపోతే కోర్టుకు సైతం వెళ్తామని అన్నారు. నిరసన కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె. చందు యాదవ్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు కే. వెంకటస్వామి,పార్టీ నాయకులు తుపాకుల రాములు,ఖాసీం,వెంకటేష్, జెట్టి శ్రీను, తిరుపతయ్య,కిరణ్,బాలస్వామి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యా శాఖ రాష్ట్ర కమిటీలో రెడ్డంగారి నవీన్ రెడ్డికి చోటు



**మేడ్చల్, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా శాఖలో అడ్మిషన్ అలాగే ఫీజు రెగ్యులేటరీ కమిటీ (ప్రవేశ అలగే ఫీజు నియంత్రణ కమిటీ) సభ్యులుగా కిష్టాపూర్ - పూడూరు డివిజన్ పరిధి కిష్టాపూర్ గ్రామానికి చెందిన చార్టర్ అకౌంటెంట్ రెడ్డంగారి నవీన్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ధరల నియంత్రణ కమిటీలో నవీన్ రెడ్డి సేవలు అందించారు. ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నత విద్యా శాఖ రాష్ట్ర కమిటీలో సభ్యులుగా నియమించిందని, వారి నమ్మకాన్ని వొమ్ము చేయకుండా సేవలు అందిస్తానని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఫీజుల నియంత్రణకు పాటు పడతానని స్పష్టంచేశారు.

# పేదల వైద్యానికి అండగా ఎమ్మెల్యే శ్రీగణేష్

## రూ 9.50 లక్షల ఎల్ ఓ సి ల అందజేత -- లబ్ధిదారులకు భరోసా



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 30.(ప్రజా జ్యోతి):** పేదల వైద్యానికి అండగా నిలుస్తూ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గురువారం తన కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు మొత్తం రూ 9.50 లక్షల విలువైన ఎల్ ఓ సి లను అందజేశారు.ప్రభుత్వం నుంచి నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం మంజూరైన ఈ ఎల్ ఓ సిలను ఎమ్మెల్యే స్వయంగా అందజేసి, రోగులు త్వరగా కోలుకుని ఆరోగ్యకరమైన జీవనం కొనసాగించాలని ఆకాంక్షించారు.లబ్ధిదారుల వివరాలు:

బాలంరాయి అన్న నగర్‌కు చెందిన ప్రవీణ్ కుమార్ సతీమణి రాజరాజేశ్వరి - రూ 4,00,000

అల్వాల్ లోతుకుంటకు చెందిన యాదగిరి సతీమణి లావణ్య - రూ3,00,000

లి కార్ఖానా ప్రాంతానికి చెందిన రాజు కుమార్తె నళిని - రూ2,50,000

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ పేదల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అవసరమైన ప్రతి ఒక్కరికి వైద్య సహాయం అందేలా తనవంతు కృషి కొనసాగిస్తానని తెలిపారు.

# ఐజీ కాలనీ సమస్యలపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కాలనీ లో పర్యటన





**ఉప్పల్ ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి** చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఐడి కాలనీ సమస్యలపై ఉప్పల్ ఎమ్మెల్యే పర్యటించి కాలనీలో నివసిస్తున్న ప్రజలు ఎదుర్కొంటున్న పైకప్పుల లీకేజీలు డ్రైనేజ్ సమస్యలు, భవనాల స్లాబ్ పగుళ్లు వంటి తీవ్రమైన ఇబ్బందులను ఆయన గత అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారు.

ఈ సమస్యల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సంబంధిత అధికారులతో కలిసి ఐజీ కాలనీని ప్రత్యక్షంగా సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు కాలనీలోని మౌలిక సదుపాయాల మెరుగుదలకు అవసరమైన చర్యలు తీసుకుంటా మని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా శాశ్వత పరిష్కారం కల్పించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం







**దోమ ఏప్రిల్ 30 ( ప్రజా జ్యోతి ) :** వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని శివారెడ్డి పల్లి, బొంపల్లి, ఖమ్మం నాచారం, మోత్కూర్ గ్రామాలలో పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి చొరవతో పిఏసిఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో దోమ మండల మాజీ పిఏసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాఘవేందర్ రెడ్డి,శాంతు కుమార్ మరియు దోమ సర్పంచ్ శివ కుమార్ రెడ్డి,మోత్కూర్ సర్పంచ్ ఆనంద్ కుమార్,శివారెడ్డి పల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి మరియు సంబంధిత అధికారులు మరియు మాజీ పిఏసిఎస్ డైరెక్టర్స్,వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యాలకు అనుగుణంగా నిర్మాణ పనుల వేగం పెంచాలి

**– అధికారులను ఆదేశించిన కలెక్టర్ దీపక్ తివారి**



**వికారాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి):** జిల్లాలో సీసీ రోడ్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఎస్ఎస్జీ భవనాలు, స్కూల్ కాంపౌండ్ వాల్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన ఈ సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పురోగతి, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి కార్యక్రమంపై సమగ్రంగా చర్చిస్తూ, హౌసింగ్, అంగన్‌వాడి, పీహెచ్‌సీ కేంద్రాలు, గోదాములు తదితర నిర్మాణ పనులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. ఇప్పటికే మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు, గ్రౌండింగ్ కాని పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. ప్రతి మండలానికి కేటాయించిన లక్ష్యాల మేరకు గ్రామ పంచాయతీ, వీఏఓ, అంగన్‌వాడి భవనాల నిర్మాణాలను పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌ను విజయవంతంగా అమలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, డీఆర్‌డీవో శ్రీనివాస్, డీఈఓ రేణుకాదేవి, పంచాయతీ రాజ్ ఇఇ ఉమేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## మే డే వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**– కలెక్టర్ దీపక్ తివారి పిలుపు**



**వికారాబాద్ ప్రతినిధి ఏప్రిల్30( ప్రజా జ్యోతి):** జిల్లాలో మే 1న జరగనున్న కార్మిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఉదయం 10 గంటలకు కార్మిక శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్మికులు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. వివిధ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## వరి కొనుగోళ్లు నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలి


**– జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):** జిల్లాలో రబీ 2025–26 సీజన్‌కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సూచించారు. గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ప్రారంభించి రైతులకు అవసరమైన త్రాగునీరు, నీడ, తూకం యంత్రాలు వంటి సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రైతులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని తీసుకురావాలని, తేమ, మట్టి వంటి అంశాలను ముందుగా పరిశీలించాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియను ఆన్‌లైన్ విధానంలో పారదర్శకంగా నిర్వహిస్తూ, జీపీఎస్ సదుపాయంతో ధాన్యం రవాణాను పర్యవేక్షిస్తామని చెప్పారు. రైతుల వివరాలను ఆధార్ ద్వారా ధృవీకరించి, కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన నగదు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ు

## ఘనంగా శ్రీశ్రీశ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి జయంతి

**పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన దొడ్ల వెంకటేష్ గౌడ్**




**కూకట్ పల్లి, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) :** శ్రీశ్రీశ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి జయంతి సందర్భంగా అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని తులసి నగర్ కాలనీ లోని శ్రీ లీలాద్రి క్షేత్ర శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ చైర్మన్ మాధవరం కాంతారావు ఆహ్వానం మేరకు డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బి.వెంకటేష్ గౌడ్, పోశెట్టిగౌడ్, ఎస్.యాదగిరి, భక్తులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల పనులు వేగవంతం చేయాలి

**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 30( ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా అధికారులకు ఆదేశించారు. గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పాఠశాలల్లో త్రాగునీరు, విద్యుత్, ప్రహరీ గోడలు, బాలబాలికలకు వేర్వేరు మరుగుదొడ్లు వంటి సదుపాయాలు పూర్తి స్థాయిలో కల్పించాలని సూచించారు. విద్యా ఫలితాల మెరుగుదలకు ప్రత్యేక దృష్టి పెట్టి, విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా బోధన చేయాలని చెప్పారు. ప్రతి విద్యార్థికి ఆధార్/అపార్ నమోదు తప్పనిసరి చేయాలని పేర్కొన్నారు. కస్తూరిబా గాంధీ, ఆదర్శ పాఠశాలల్లో పరీక్షల్లో అనుతీర్ణులైన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించాలని



సూచించారు. ప్రజా పాలన––ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా విద్యాశాఖ వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ దీపక్



తివారి మాట్లాడుతూ, జిల్లాలో పాఠశాలలు, వసతి గృహాల్లో అన్ని సదుపాయాలు కల్పిస్తూ, విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నామని చెప్పారు. వారోత్సవాల నిర్వహణతో పాటు మౌలిక వసతుల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.

# 10వ తరగతి పరీక్షల్లో నారాయణ వివేకానంద నగర్ బ్రాంచ్ విజయ భేరి

**– 100% ఫలితాలతో ఘన విజయం...**
**అభినందించిన ఏజీఎం వేణుగోపాల్**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) :** హైదరాబాద్, కూకట్ పల్లి నారాయణ విద్యా సంస్థ వివేకానంద నగర్ బ్రాంచ్‌లో ఈ విద్యా సంవత్సరానికి చెందిన 10వ తరగతి ఫలితాలు అద్భుత విజయాన్ని నమోదు చేశాయి. ఈ సంవత్సరం 100% ఉత్తీర్ణత సాధించడం సంస్థకు గర్వకారణంగా నిలిచింది. ఈ ఫలితాల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. మొదటి ర్యాంక్‌ను సిహెచ్. తణుషి 592/600 మార్కులతో సాధించగా, రెండవ ర్యాంక్‌ను ఎం. మనిష్ 590/600 మార్కులతో సాధించి ప్రతిభ చాటారు. మొత్తం 55 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించగా, 580 పైగా మార్కులు 4 మంది విద్యార్థులు సాధించడం విశేషం. ఈ ఫలితాలు విద్యార్థుల కష్టపాటు, ఉపాధ్యాయుల అంకితభావానికి నిదర్శనం. ఈ సందర్భంగా ఏజీఎం వేణుగోపాల్ అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల శ్రమతో పాటు తల్లిదండ్రుల సహకారం కూడా ఈ విజయానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు.

పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేత మేడం మాట్లాడుతూ, “మా విద్యార్థుల కష్టం, ఉపాధ్యాయుల అంకితభావం వల్ల ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయి. భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు




కొనసాగిస్తూ, ఇంకా మెరుగైన ఫలితాల కోసం మా సంస్థ నిరంతరం కృషి చేస్తుంది” అని తెలిపారు.

# మహిళల ఆర్థిక సాధికారతకు స్వయం సహాయక సంఘాలే కీలకంగా మారాయి

**– రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి**
**– రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బృందంతో జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక సమీక్ష సమావేశం**

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):** మహిళల ఆర్థిక సాధికారతకు స్వయం సహాయక సంఘాలే కీలకంగా మారాయని రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా గ్రేట్ హైదరాబాద్ పరిధిలోని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి జోనల్ కార్యాలయంలో అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బృందంతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రత్యేక స్వయం సహాయక సంఘాలు ఏర్పాటుపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజల్లో అవగాహన పెంచి మరిన్ని స్వయం సహాయక సంఘాల



గ్రూపులను ఏర్పాటు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమం కింద ఇప్పటి వరకు జోనల్ పరిధిలో మొత్తం 195 స్వయం సహాయక సంఘాల గ్రూపులు కొత్తగా ఏర్పాటు చేసినట్లు సమావేశంలో తెలియజేశారు. ఈ సంఖ్యను మరింత పెంచడానికి వార్డు స్థాయిలో విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. మహిళల ఆర్థిక సాధికారతకు స్వయం సహాయక సంఘాలు ఎంతో కీలకంగా మారాయి



అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబాన్ని ఈ కార్యక్రమంలో భాగస్వాదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ పరిధిలోని జిహెచ్ఎంసి అధికారులు, అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్‌లో రూ.5,60,000 ప్రైవేట్ స్కాలర్‌షిప్‌ల పంపిణీ

**ఉప్పల్ ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి :**స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్లోనిన్న/ఈరోజు రెండు రోజులు విద్యార్థులకు మొత్తం రూ.5,60,000 విలువైన ప్రైవేట్ స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. ఇందులో మలబార్ జ్యువెలరీ సంస్థ ఆధ్వర్యంలో రూ.2,60,000 ఇండస్ట్రియల్ అండ్ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా అందుకున్నారు. అలాగే గుంటూరుకు చెందిన సమర్థన్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా రూ.3,00,000 ఆర్థిక సహాయాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయకుమార్ చేతుల మీదుగా అర్హులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించారు.ఈ ప్రత్యేక కార్యక్రమం ప్రైవేట్ స్కాలర్‌షిప్‌ల కన్వీనర్ డాక్టర్ జి. తిరుపతయ్య ఆధ్వర్యంలో నిర్వహించబడింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయకుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం తోడ్పాటు అందిస్తున్న సమర్థన్ స్వచ్ఛంద సేవా సంస్థకు, అలాగే తమ సీఎస్ఆర్ నిధుల ద్వారా స్కాలర్‌షిప్‌లు అందించిన మలబార్ జ్యువెలరీ సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కళాశాలకు క్రమం తప్పకుండా హాజరవుతూ, మొదటి రెండవ సెమిస్టర్‌లలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మెరిటోరియస్ విద్యార్థులకు ఈ ఉపకార వేతనాలు అందజేయడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ఈ స్కాలర్‌షిప్‌ల సాధనకు అహర్నిశలు కృషి చేసిన డాక్టర్ తిరుపతయ్య ను అలాగే కార్యక్రమం విజయవంతశీ కావడానికి సహకరించిన కళాశాల ఎల్‌డీసీ సూర్య దీప్త రెడ్డిని ప్రిన్సిపాల్



అభినందించారుప్రతి సంవత్సరం వివిధ స్వచ్ఛంద సంస్థలు కళాశాల విద్యార్థులకు ప్రైవేట్ స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నాయని గత సంవత్సరం రూ.3 లక్షలు, ఈ సంవత్సరం రూ.5.60 లక్షలు అందాయని తెలిపారు. అదేవిధంగా విప్రో స్కాలర్‌షిప్‌లు కూడా త్వరలో విద్యార్థుల ఖాతాల్లో జమ కానున్నాయని డాక్టర్ తిరుపతయ్య తెలియజేశారువిద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరవుతూ అన్ని సబ్జెక్టుల్లో మంచి మార్కులు సాధిస్తే భవిష్యత్తులో మరిన్ని స్కాలర్‌షిప్‌లు పొందే అవకాశాలు ఉంటాయని సూచించారు. ప్రైవేట్ కళాశాల ఫీజులు చెల్లించి చదవాల్సి వస్తే, ప్రభుత్వ కళాశాలలో మాత్రం ఉచిత విద్యతో పాటు స్కాలర్‌షిప్‌ల రూపంలో ఆర్థిక సహాయం కూడా లభిస్తుందని వివరించారు. అంతేకాకుండా ప్రభుత్వ కళాశాలలో పీహెచ్‌డీ, నెట్ అర్హతలు కలిగిన అధ్యాపకులు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని తెలిపారు విద్యార్థులు తమ చుట్టుపక్కల ఉన్న ఇతర విద్యార్థులను కూడా ప్రభుత్వ కళాశాలలో ప్రవేశాలు పొందేలా ప్రోత్సహించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జల్ద విశ్వనాథ కుమార్, డాక్టర్ యమున, విజయ్ కుమార్, డాక్టర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

# రవీంద్రభారత వేదికగా దళిత గౌరవానికి నిలువెత్తు నిదర్శనం

-- ఎన్కేపల్లి యువకుడు పడాల బాబుకు "దళిత రత్న" అవార్డు






**మోమిన్ పేట్ ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో గురువారం నగరంలోని రవీంద్రభారతి లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో మోమిన్‌పేట్ మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామానికి చెందిన యువకుడు పడాల బాబుకు ప్రతిష్ఠాత్మక "దళిత రత్న" అవార్డు ప్రదానం చేయడం జరిగింది. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూ, సేవా భావంతో ముందుకు సాగుతున్న పడాల బాబు చేసిన సేవలను గుర్తిస్తూ ఈ అవార్డు అందజేయడం విశేషం. గ్రామ స్థాయి నుంచి సామాజిక చైతన్యం పెంపొందించడంలో, పేదలకు అండగా నిలవడంలో, యువతను సన్మార్గంలో నడిపించడంలో ఆయన చేసిన కృషి ప్రశంసనీయం. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు మాట్లాడుతూ, పడాల బాబు లాంటి యువకులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు. దళిత సమాజానికి గౌరవాన్ని తీసుకువచ్చే విధంగా ఆయన చేస్తున్న సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. అవార్డు స్వీకరించిన అనంతరం పడాల బాబు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ గౌరవాన్ని అందించిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో మరింత సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజానికి సేవ చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఎన్కేపల్లి గ్రామ ప్రజలు, మోమిన్‌పేట్ మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ, తమ గ్రామానికి చెందిన వ్యక్తి రాష్ట్ర స్థాయి గౌరవం పొందడం గర్వకారణమని పేర్కొన్నారు.

# పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు





- కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై విస్తృత చర్చ

**బోయిన్ పల్లి, ఏప్రిల్ 30.(ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దీపక్ జాన్ ఆధ్వర్యంలో గురువారం గాంధీ భవన్ లో నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సమావేశంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, మండల మరియు డివిజన్ స్థాయి కమిటీల ఏర్పాటు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో కడియం కావ్య, రాజ్యసభ సభ్యులు అనీల్ కుమార్ యాదవ్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, గాంధీ భవన్ కంట్రోల్ రూమ్ కోఆర్డినేటర్లు గంపా వేణుగోపాల్, కైలాష్ కుమార్ తో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీకి చెందిన అనుబంధ సంఘాల నాయకులు హాజరయ్యారు.

# పేదల సొంతింటి కల సాకారమే ప్రభుత్వ లక్ష్యం







- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- దామరగిద్ద, హస్తేపూర్ లో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం
- హస్తేపూర్‌లో రూ.20 లక్షల సీసీ రోడ్డుకు శ్రీకారం



**చేవెళ్ల, ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి):** ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని హస్తేపూర్, దామరగిద్ద గ్రామాల్లో దప్పు రాజు, పవన్ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను, హస్తేపూర్ గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును బుధవారం ఆయన ప్రారంభించారు. మొదట హస్తేపూర్ గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే, అనంతరం అక్కడే రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. తరువాత చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దామరగిద్ద వార్డులో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. ఒక ఇల్లు అంటే కేవలం నాలుగు గోడలు మాత్రమే కాదని, అది ఒక కుటుంబానికి భద్రత, గౌరవం, భవిష్యత్తుకు బలమైన పునాది అని పేర్కొన్నారు. పేదల జీవితాల్లో స్థిరత్వం తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామాభివృద్ధిలో రహదారులు కీలక పాత్ర పోషిస్తాయని, హస్తేపూర్‌లో నిర్మించిన సీసీ రోడ్డుతో ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని తెలిపారు. ఇది గ్రామ అభివృద్ధికి మరో ముందడుగని చెప్పారు. దామరగిద్ద వార్డులో కూడా ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించడం ఆనందంగా ఉందని, పట్టణం అయినా గ్రామం అయినా ప్రతి ఒక్కరికీ సమానంగా అభివృద్ధి చేరాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజల సహకారంతో చేవెళ్ల నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి, హస్తేపూర్ సర్పంచ్ జ్యోతి కౌన్సిలర్లు శైలజ ఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్, గోపాల్ రెడ్డి, పైండ్ల మధుసూదన్‌రెడ్డి, కృష్ణ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, మాజీ పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు లొంక శ్రీనివాస్ గౌడ్, మండల్ పార్టీ అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు మధుసూదన్ గుప్తా, పడాల ప్రభాకర్, శంకర్, జాంగిర్, లియాకత్, ఖాదీర్, రవీందర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ప్రభు గుప్తా, మాల వెంకటయ్య, మాల నర్సిములు, పోతురాజు నవీన్, దొడ్డి మల్లేష్, అక్నాపూరం నర్సిములు, దొడ్డి అంజయ్య, దొడ్డి సత్తయ్య, మాచన్‌పల్లి రాంచందర్, రాజేష్ గౌడ్, రమేష్ గౌడ్, బోడ ప్రకాష్, ప్రసాద్, దప్పు మహేందర్, దప్పు రత్నతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి పదవులు దక్కుతాయి

స్టేట్ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ, సూర్యాపేట డిస్టిక్ ఇన్చార్జ్ జిట్టా రమ్యకృష్ణ



**కూకట్ పల్లి, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీలో పదవులు ఆశించకుండా కష్టపడి పనిచేసే వారిని అధిష్టానం గుర్తించి తగిన పదవులు కట్టబెడుతుందని స్టేట్ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ, సూర్యాపేట డిస్టిక్ ఇన్చార్జ్ జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్ అన్నారు. గురువారం గాంధీభవన్ లో జరిగిన స్టేట్ యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ లో స్టేట్ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ, సూర్యాపేట డిస్టిక్ ఇన్చార్జ్ జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్, స్టేట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివశరణ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టేట్ యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ లు భవ్య, రోషిని పాల్గొన్నారు. రోషిని, భవన మాట్లాడుతూ రానున్న జిహెచ్ఎంసి ఎలక్షన్లు కార్పొరేషన్ నామినేటెడ్ పోస్టల్ లో యూత్ కాంగ్రెస్ తరపున అవకాశాలు ఉంటాయని తెలియజేశారు. ఈ ఎగ్జిక్యూటివ్ మీటింగ్లో లో స్టేట్ యూత్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ డిగ్రీ ప్రభుత్వ కళాశాలలో నూతనంగా ఏర్పడిన ఉప్పల్ ప్రెస్ క్లబ్ (ప్రింట్ & ఎలక్ట్రానిక్ ) కమిటీకి సన్మానం




**ఉప్పల్ ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి :** ఉప్పల్ లో నూతనంగా ఏర్పడిన ఉప్పల్ ప్రెస్ క్లబ్ (పి డ ఈ ) అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్ ను ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి ( ఆనంద్ అనుదీప్ ) కల్చరల్ సెక్రటరీ షేక్ యాకూబ్ పాషాను ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ కే విజయ్ కుమార్ వారి అధ్యాపక బృందము కళాశాలలో ఘనంగా సన్మానించారు

## భాషిత జూనియర్ కాలేజి ఎలాంటి ఫైర్ సేఫ్టీ లేకుండా ఐదు అంతస్తుల భవన నిర్మాణం

కాలేజ్ భవనాన్ని వెంటనే సీజ్ చేయాలి...యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్







**కూకట్ పల్లి, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ తరపున మెడ్చల్--మల్కాజిగిరి జిల్లా అగ్నిమాపక అధికారి (డీఎఫ్ఓ)కు చింతల్‌లో ఉన్న భాషిత జూనియర్ కాలేజ్‌పై అత్యవసరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్ గురువారం ఫిర్యాదు నమోదు చేశారు. సదరు కాలేజ్ తప్పనిసరి ఫైర్ ఎన్‌ఓసి లేకుండా ఐదు అంతస్తుల భవనాన్ని అక్రమంగా నిర్వహిస్తూ, ప్రాథమిక అగ్నిసురక్షా నిబంధనలను ఘోరంగా ఉల్లంఘిస్తోంది. ఇది కేవలం నియమాల ఉల్లంఘన మాత్రమే కాకుండా, వందలాది విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న తీవ్రమైన నిర్లక్ష్యం. ఈ విషయంపై ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ ఇప్పటికే ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యదర్శి, జిల్లా కలెక్టర్, ఇతర సంబంధిత శాఖల అధికారులకు పలు ప్రాతినిధ్య పత్రాలు సమర్పించి, తక్షణ జోక్యం చేసుకోవాలని కోరారు. అధికారులు వెంటనే స్పందించకపోతే, ఇది స్పష్టమైన పరిపాలనా వైఫల్యంగా పరిగణించబడుతుంది. ఏదైనా అనర్థం సంభవించిన పక్షంలో, కాలేజ్ యాజమాన్యం తో పాటు నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కూడా పూర్తి బాధ్యత ఉంటుంది.

తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ డిమాండ్లు

కాలేజ్ భవనాన్ని వెంటనే సీజ్ చేయాలి, యాజమాన్యంపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి, సంబంధిత అధికారుల బాధ్యతను నిర్ధారించి చర్యలు తీసుకోవాలి. విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ స్పష్టం చేస్తోంది. అవసరమైతే, ఈ అంశంపై మరింత తీవ్ర ఆందోళనలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరిస్తోంది.

## ఆలయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే శ్రీగణేష్

ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజల ఆయురారోగ్యాల కోసం ప్రార్థన





**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 30.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గురువారం బోయిన్‌పల్లి ఏడుగుళ్ళ దుర్గాదేవి దేవాలయంలో జరిగిన ధ్వజస్థంభ 8వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాల కోసం ప్రార్థించారు. అనంతరం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే, నూతన వధూవరులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెన్నెల తదితరులు పాల్గొన్నారు

## విమాన ప్రయాణికులు, సిబ్బంది ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు.

దిల్లీ నుంచి హైదరాబాద్ బయల్దేరేందుకు ఆకాశ ఎయిర్ విమానం రన్‌వేపై నిలిచి ఉంది. అదే సమయంలో లేహ్ నుంచి వచ్చి పార్కింగ్ వైపు వెళ్తున్న స్పైస్‌జెట్ విమానం ఆకాశ ఎయిర్ విమానాన్ని పక్కనుంచి తాకుతూ వెళ్లింది. ఈ ప్రమాదంలో స్పైస్‌జెట్ కుడివైపు రెక్క భాగం ధ్వంసమైంది. అదే క్రమంలో ఆకాశ ఎయిర్ విమానం ఎడమవైపు భాగం స్వల్పంగా దెబ్బతింది. ఈ ఘటన విమానాశ్రయంలోని టెర్మినల్ 1 వద్ద మధ్యాహ్నం 2.15 గంటల ప్రాంతంలో జరిగింది. ఈ ప్రమాదంపై డైరెక్టర్ జనరల్? సివిల్ ఏవియేషన్? స్పందించింది. అకాశ ఎయిర్- స్పైస్‌జెట్ విమానాల ఘటనపై దర్యాప్తు చేపట్టింది. విచారణ పూర్తయ్యే వరకు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్, స్పైస్‌జెట్ పైలట్లను విధుల నుంచి తొలగించింది

## ఏడుగుళ్ల దుర్గామాత ఆలయంలో ధ్వజస్థంభ వార్షికోత్సవం ఘనంగా చండి హోమం, సత్యనారాయణ వ్రతం, అన్నప్రసాద వితరణ నిర్వహణ





**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 30.(ప్రజా జ్యోతి):** న్యూ బోయిన్‌పల్లి ఏడుగుళ్ల దుర్గామాత అమ్మవారి ఆలయంలో ధ్వజస్థంభ 8వ వార్షికోత్సవ పూజ ఆధ్యాత్మిక వాతావరణంలో అంగరంగ వైభవంగా జరిగింది.బీజేపీ నాయకులు టి. ఎన్. మురారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మహోత్సవ కార్యక్రమానికి జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయంలో చండి హోమం, సత్యనారాయణ వ్రతం నిర్వహించడంతో పాటు అమ్మవారికి వడిబియ్యం సమర్పించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఓం ప్రకాష్ యాదవ్, వర ప్రసాద్, ముకేశ్ యాదవ్ తదితరులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో నెరవేరుతున్న సొంతింటి కల

- ఇందిరమ్మ ఇళ్లు నిరుపేదలకు వరం
- మాజీ ఎంపీటీసీ ఎదిరే చంద్రయ్య, మాసన్నగారి మాణిక్యరెడ్డి





**చేవెళ్ల, ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి):** ప్రజా పాలనలో పేదల సొంతింటి కల సాకారం అవుతోందని మాజీ ఎంపీటీసీ ఎదిరే చంద్రయ్య, మాసన్నగారి మాణిక్యరెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దేవుని ఎర్రవల్లి వార్డులో బేగరి శ్రీనివాస్ నూతన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేదలకు వరంలాంటిదని పేర్కొన్నారు. గృహహీనులకు గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి పేద కుటుంబానికి సొంతిల్లు ఉండాలన్నదే ప్రభుత్వ సంకల్పమని, ప్రజా పాలనలో ఆ లక్ష్యం దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వార్డు ఉపాధ్యక్షుడు శివయ్య, బేగరి అరుణ్‌కుమార్, బక్కయ్యతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం




**తలకొండపల్లి,ఏప్రిల్30 (ప్రజాజ్యోతి);** మానవసేవే మాధవసేవ అని బిజెపి సీనియర్ నాయకులు దోసవాడ సుదర్శన్ రెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామ ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ అధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని బిజెపి సీనియర్ నాయకులు దోసవాడ సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం చలివేంద్రం వద్ద ఆయన ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు రాగి అంబలి పంపిణి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ...వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహార్తిని తీర్చడానికి ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.గ్రామంలోని ఎస్‌బిఐ బ్యాంకు వద్దకు వచ్చే ప్రజలు చల్లటి నీరు,మాజ్జిగా,అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు.గ్రామంలో ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ తిరుమణి రాఘవేందర్ గౌడ్,ఆయిల్ శ్రీశైలం నాయకులు యువకులు తదితరులున్నారు.

# భవిష్యత్ తరాలకు మనమిచ్చే ఆస్తి చదువే

- విద్యార్థులను సన్మార్గంలో నడిపించే బాధ్యత టీచర్లదే
- వికసిత్ భారత్ లక్ష్యంగా స్టూడెంట్లను తీర్చిదిద్దాలి
- బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, ఏవీఎన్ రెడ్డి
- నాచారం డీపీఎస్ లో ముగిసిన తపస్ రాష్ట్ర స్థాయి అభ్యాస వర్గ సమావేశాలు

హైదరాబాద్: భవిష్యత్ తరాలకు మనమిచ్చే ఆస్తి చదువు మాత్రమేనని.. స్టూడెంట్లను మంచి మార్గంలో నడిపించే బాధ్యత ఉపాధ్యాయులదేనని బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, ఏవీఎన్ రెడ్డి అన్నారు. నాచారంలోని ఢిల్లి పబ్లిక్ స్కూల్ లో రెండ్రోజుల పాటు జరిగిన తపస్ (తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం) రాష్ట్ర స్థాయి అభ్యాస కార్యవర్గ సమావేశాలు గురువారం సాయంత్రం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, ఏవీఎన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మల్క కొమరయ్య మాట్లాడుతూ.. వికసిత్ భారత్ లక్ష్యంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని తపస్ సభ్యులకు పిలుపునిచ్చారు. భావి భారతాన్ని నిర్మించే బాధ్యత టీచర్లపైనే ఉందన్నారు. స్టూడెంట్లలోని నైపుణ్యాన్ని గుర్తించి.. వారికి ఆ దిశగా సరైన ప్రోత్సాహం అందించాలన్నారు. గురువులు చెప్పే మాటలు.. విద్యార్థుల్లో మార్పును తీసుకొస్తాయని మల్క కొమరయ్య అన్నారు. విద్యాభివృద్ధి కోసం తెలంగాణకు కేంద్రం నుంచి నిధులు వస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్స్ ఇవ్వకపోవడం వల్ల ఆ నిధులు వెనక్కి వెళ్లిపోతున్నాయని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం.. అసమర్థ పనితీరుతో




కేంద్ర నిధులను సరిగా వినియోగించుకోవట్లేదని కొమరయ్య మండిపడ్డారు. తన సహచర టీచర్స్ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డితో కలిసి ప్రభుత్వ స్కూళ్లలో సమస్యలు, టీచర్ల సమస్యలపై శాసనమండలిలో ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తున్నానని ఆయన తెలిపారు. కేంద్రం తీసుకొచ్చిన జాతీయ నూతన విద్యావిధానం--2020ను తెలంగాణలోనూ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పీఆర్సీ అమలు, సీపీఎస్ రద్దు లాంటి టీచర్ల ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తపస్ ను క్షేత్ర స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలన్నారు. తపస్ రాష్ట్ర స్థాయి అభ్యాస వర్గ సమావేశాల్లో స్టూడెంట్లలా మారి శిక్షణ తరగతుల్లో ఉపాధ్యాయులు పాల్గొనడం సంతోషకరంగా ఉందని మల్క కొమరయ్య తెలిపారు.

అనంతరం 'తపస్ వాయిస్' సోషల్ మీడియా వేదికను ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, ఏవీఎన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీలను తపస్ రాష్ట్ర అధ్యక్షులు వొడ్నాల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పెంటయ్య ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అఖిల భారత సంఘటన మంత్రి మహేంద్ర కపూర్, సహ సంఘటన మంత్రి గుంతా లక్ష్మణ్ జీ, తెలంగాణ రాష్ట్ర సంఘటన మంత్రి హనుమంత రావు, తపస్ రాష్ట్ర అధ్యక్షుడు వొడ్నాల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పెంటయ్య, తపస్ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళలు, యువతకు చట్టాలపై అవగాహన శిబిరాలు



**మేడ్చల్ ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ జిల్లాలో మూడు వేర్వేరు ప్రాంతాల్లో మహిళలు, యువతకు చట్టాలు అలాగే భద్రతపై బుధవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మొత్తం 268 మంది పాల్గొని చైతన్యం పొందారు. దుండిగల్ డబుల్ బెడ్‌రూం కాలనీలో స్వయం సహాయక సంఘాల సభ్యులతో నిర్వహించిన కార్యక్రమంలో 62 మంది పాల్గొన్నారు. తుర్కపల్లి రోషిణి స్కిల్ టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్‌లో 53 మంది మహిళలు హాజరయ్యారు. కొంపల్లి సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌లో జరిగిన కార్యక్రమంలో 154 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోక్సో చట్టం, అత్యాచార నిరోధక చట్టాలు, భరోసా సేవలు, లింగ అసమానత, పితృస్వామ్యం, లింగ సమానత్వం, సెక్సిజం వంటి అంశాలపై వివరించారు. అలాగే మానవ అక్రమ రవాణా, కార్మిక దోపిడి, లైంగిక దోపిడి, ఈవ్ టీజింగ్, అవయవాల అక్రమ వ్యాపారం, చిన్నారుల వివాహాలు, చిన్నారులపై లైంగిక దాడులు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సైబర్ స్టాకింగ్, సైబర్ బుల్లీయింగ్, సైబర్ మోసాలపై జాగ్రత్తలు వివరించి, పలు కేస్ స్టడీస్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. అత్యవసర సహాయ సేవలు, మహిళా హెల్ప్‌లైన్ నంబర్లు 1091, 181, 1098, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 వంటి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా నేరాలను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంటర్ అడ్మిన్ కళ్యాణి, లీగల్ కౌన్సిలర్ అఖిల, మౌనిక, సమీనా, మౌనిక, స్వప్న ప్రజలు తదితరులు పాల్గొనారు..

## మే 5 న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై రిలే నిరాహార దీక్ష



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మే 5న హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న 'రిలే నిరాహార దీక్ష' సన్నాహక సమావేశం గురువారం నాంపల్లిలోని టీఎన్జీఓస్ జిల్లా కార్యాలయ ప్రాంగణంలో



జరిగింది. ఈ సమావేశానికి టీఎన్జీఓ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సేనీ (ముజీబ్) ముఖ్య అతిథిగా హాజరై దిశానిర్దేశం చేశారు.ఈ నిరసన కార్యక్రమానికి సంబంధించి హైదరాబాద్ జిల్లా ఇన్-ఛార్జ్‌గా డాక్టర్ ముజీబ్ వ్యవహరిస్తూ, కార్యక్రమం విజయవంతం కావడానికి అవసరమైన అన్ని వసతులు,ఏర్పాట్లను సమకూర్చనున్నట్లు జిల్లా చైర్మన్ ఎస్. విక్రమ్ కుమార్, కన్వీనర్ ఎం.బి. కృష్ణ యాదవ్ వెల్లడించారు.సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం స్పందించని పక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.మే 5న జరిగే ఈ దీక్షలో పాల్గొనే ఉద్యోగులందరూ తప్పనిసరిగా కాజువల్ లీవ్ దరఖాస్తు చేసుకుని, భారీ సంఖ్యలో తరలిరావాలని తీర్మానించారు. రెండో పీఆర్సీ అమలు,పెండింగ్ బిల్లుల విడుదల, సీపీఎస్ రద్దు వంటి 64 డిమాండ్ల సాధనలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ నుండి శ్రీ ఏ.శ్యామ్ సుందర్, డీటీఎఫ్ నుండి ఎం.వినోద్ కుమార్, ఎస్టీయూటీఎస్ నుండి మొహమ్మద్ ఇఫ్తేకారుద్దీన్, పీఆర్టీయూటీఎస్ నుండి వి. అశోక్, రమేష్, క్లాస్-4 ఎంప్లాయీస్ యూనియన్ నుండి వి. సత్యనారాయణ, టీఎన్జీఓస్ యూనియన్ నుండి కురాడి శ్రీనివాస్,పి. పేరయ్య, షౌకత్ హుస్సేన్ తదితర నేతలు పాల్గొన్నారు.అన్ని సంఘాల నేతలు సమన్వయంతో పనిచేసి దీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఉత్తర ప్రతిభ కనబరిచిన 10వ తరగతి విద్యార్థులకు ఘన సన్మానం



**తలకొండపల్లి,ఏప్రిల్30 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రదన గ్రామంలో బుధవారం విడుదల చేసిన పదవతరగతి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించిన నాగుల వర్షిక(528),మట్ట అక్షర(522),జర్పుల శివప్రసాద్(487)లు ఉత్తమ ప్రతిభ కనబరిచిన సందర్భంగా వారికి గురువారం గ్రామ సర్పంచ్ సొల్లు రంగమ్మ,ఉప సర్పంచ్ ఎన్నెడ్ల రవీందర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ సొల్లు సుధాకర్‌లు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈసారి కూడా మన పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించడంలో తోడ్పడిన పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులకు చంద్రధన గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.అలాగే ఉత్తమ ఫలితాలు సాధించిన తల్లిదండ్రులను అభినందించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు అజయ్,మోక్తల జంగయ్య గౌడ్,కటికల శేఖర్ యాదవ్,నిదురం అశోక్,నిదురం యాదయ్య,పురుషోత్తం,నవీన్,శ్రీనివాసులు,కృష్ణ,శ్రీనయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు మట్ట తిరుపతయ్య,నాగుల సుభాష్,శ్రీను తదితరులున్నారు.

## జర్నలిస్టులపై దాడులు అమానుషం

- పిరికిపందల చర్యలు ఆపండి – జర్నలిస్టుల రక్షణను కాపాడండి!
- నిన్న ఏబీఎన్ ఆంధ్రజ్యోతి జర్నలిస్ట్ జగన్ ఆటవిక హత్య.. నేడు సాక్షి జర్నలిస్ట్ శ్రీనివాసరావుపై దాడి.. ఈ దౌర్జన్యాలు ఇంకెన్నాళ్లు?
- నిజాలను రాస్తే తట్టుకోలేని అక్రమార్కులకు సరైన బుద్ధి చెప్తాం



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి) :** సమాజ శ్రేయస్సు కోరే జర్నలిస్టుల పై దాడులు, హత్యలు చేయడం పిరికిపంద చర్య అని, దాడులకు, హత్యలకు జర్నలిజం తల వంచదు అని తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ప్రభుత్వ అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గజ్జల శ్రీనివాస్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న వరుస దాడులు, హత్యలను నిరసిస్తూ తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం, తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో గురువారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం ముందు భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. జర్నలిస్టుల రక్షణకు తక్షణమే కఠిన చట్టాలు తీసుకురావాలని నాయకులు డిమాండ్ చేశారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏబీఎన్ ఆంధ్రజ్యోతి జర్నలిస్టు జగన్మోహన్ రెడ్డి ఆటవిక హత్యకు గురికావడం, సాక్షి జర్నలిస్టు శ్రీనివాసరావుపై దాడి జరగడంపై సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ దాడులను పిరికిపందల చర్యలుగా అభివర్ణించింది. ?నిరసన కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు, రాష్ట్ర అధ్యక్షులు గజ్జల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వం వెంటనే మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలి. జర్నలిస్టులపై దాడులకు పాల్పడే హంతకులను, అక్రమార్కులను త్వరితగతిన విచారించి కఠినంగా శిక్షించాలి. హత్యకు గురైన జర్నలిస్టుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలి. భవిష్యత్తులో ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకువచ్చి పత్రికా స్వేచ్ఛను కాపాడాలని డిమాండ్ చేశారు. ?నిజాలను నిర్భయంగా రాస్తున్న జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకోవడం ప్రజాస్వామ్యంపై దాడి చేయడమే. అక్రమార్కులారా.. సామాన్యుడి ఆగ్రహానికి మీరు బలికాక తప్పదు, ఖబడ్దార్!" అని నాయకులు హెచ్చరించారు. ?ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గద్దం సత్యనారాయణ, గిలకత్తుల శ్రీనివాస్, కోల ప్రవీణ్, వేముల రమేష్, దార్ల శ్రీనివాస్, బాలరాజు తదితరులు పాల్గొని జర్నలిస్టుల ఐక్యతను చాటారు.దాడులకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. పత్రికా స్వేచ్ఛను హరించే శక్తులపై పోరాటం కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

# కంటోన్మెంట్ లో ఎస్ సి జనాభా గణాంకాల్లో వ్యత్యాసాలు -- ఎన్ సి ఎస్ సి జోక్యం





**బోయిన్ పల్లి, ఏప్రిల్ 30.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గంలో షెడ్యూల్డ్ కులాల జనాభా గణాంకాల్లో తీవ్ర వ్యత్యాసాలు వెలుగులోకి రావడంతో జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ అధికారికంగా జోక్యం చేసుకుంది. ఈ చర్య సంకి రవీందర్ బాబు తెలంగాణ జనగణన కార్యాలయానికి సమర్పించిన ప్రతినిధి పత్రం ఆధారంగా ప్రారంభమైంది. ఫిర్యాదులో గణాంకాల్లో ఉన్న అసంగతతలను ప్రస్తావించిన అనంతరం, కమిషన్‌ను ఆశ్రయించినట్లు ఆయన తెలిపారు. దీనిపై స్పందించిన కమిషన్, జనగణన కార్యాలయం మరియు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ లకు నోటీసులు జారీ చేసింది. 10 రోజుల్లో సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశిస్తూ, ఆదేశాలను పాటించని పక్షంలో సమన్లు సహా తదుపరి చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.గణాంకాల్లో అనుమానాస్పద తగ్గుదల ఫిర్యాదు ప్రకారం, 2001 నుంచి 2011 మధ్య మొత్తం జనాభా 5.72% పెరిగినప్పటికీ, షెడ్యూల్డ్ కులాల జనాభా 25.39% తగ్గినట్లు నమోదు కావడం తీవ్ర అనుమానాలకు దారి తీస్తోంది. ఇది గణనలో లోపాలు లేదా డేటా నమోదు తప్పిదాలపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.ఈ సందర్భంగా సంకి రవీందర్ బాబు మాట్లాడుతూ, కంటోన్మెంట్ ప్రాంతంలో మాల, మాదిగ, ఆర్వా మాల వంటి ఎస్సీ వర్గాలు గణనీయమైన శాతంలో ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో గణాంకాల్లో చూపిన తగ్గుదల వాస్తవ పరిస్థితులకు విరుద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి వ్యత్యాసాలు సంక్షేమ పథకాలు, రాజకీయ ప్రతినిధిత్వం, విధాన ప్రణాళిక సామాజిక న్యాయంపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని హెచ్చరించారు. జనగణనలో జరిగిన లోపాలపై తక్షణ దర్యాప్తు
. రాబోయే జనగణనకు ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు
. ప్రజల్లో జనగణనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహణ
. గణాంకాల ధృవీకరణకు బలమైన క్రాస్-చెకింగ్ విధానం అమలు ఈ ఘటన ఖచ్చితమైన జనగణన ప్రక్రియల అవసరాన్ని మరింత స్పష్టంగా చూపుతోంది. ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణకు సరైన గణాంకాలు మరియు న్యాయమైన ప్రతినిధిత్వం ఎంత కీలకమో ఈ అంశం మరోసారి గుర్తుచేస్తోంది.ఈ కార్యక్రమంలో సంకి రవీందర్ బాబు, జీ రమేష్, సాయికుమార్, అంబాల శ్రీనివాస్, కనుకల మహేష్ కుమార్, నవీన్ కుమార్, సంతోష్, దామోదర్, కృష్ణ, మహమ్మద్ ఫసి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అధికారుల సేవలు వెలకట్టలేనివి

## - సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్





**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో 30.04.2026 నిర్వహించిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన ఏడు మంది పోలీసు సిబ్బందిని సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సీపీ,రిటైర్ అయిన సిబ్బందికి పెన్షన్ పత్రాలు అందజేసి, పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు.ఈ సందర్భం గా సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ.. యూనిఫాం పోలీస్‌కు రెండో చర్మంలాంటిదని, ప్రజల కన్నీరు తుడిచి, వారికి సేవలు అందించిన ప్రతి పోలీసు అధికారి పదవీ విరమణ సమయంలో గర్వపడాలన్నారు. ప్రతి పోలీస్ అధికారి తన కుటుంబానికి రుణపడి ఉండాలన్నారు.పోలీసులు విధుల నిర్వహించే క్రమం లో వారి కుటుంబ సభ్యులు ఎన్నో త్యాగాలు చేస్తారని గుర్తు చేశారు.ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి ప్రతిరోజూ వ్యాయామం చేయాలని, సమాజంలోని పౌరులతో సానుభూతితో, గౌరవంతో మెలగాలని సూచించారు. పదవీ విరమణ చేసిన పోలీసులు తమ అనుభవంతో పోలీస్ శాఖకు అవసరమైనప్పుడు సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్ బీ ఏడీసీపీ రవికుమార్ డీసీపీగా ప్రమోషన్ పొందినందుకు సీపీ అభినందనలు తెలిపారు.
తన పదవీ విరమణ సందర్భంగా ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్ మాట్లాడుతూ... ప్రజలకు చేరువయ్యేందుకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ఒక కానిస్టేబుల్ కుమారుడిగా కెరీర్‌ను ప్రారంభించి,నేడు డీసీపీ స్థాయికి ఎదగడం పట్ల గర్వంగా ఉందన్నారు. పోలీస్ శాఖలో శారీరక శ్రమతో పాటు హ్యూమన్ ఇంటెలిజెన్స్,మేధోపరమైన కృషి ఎంతో కీలకమని ఆయన స్పష్టం చేశారు.తన విజయ ప్రస్థానంలో కుటుంబ సభ్యుల తోడ్పాటు మరవలేనిదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు.
సైబరాబాద్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిలో ట్రాఫిక్ 2 డీసీపీ రంజన్ రతన్ కుమార్,ఎస్‌బీ ఎస్ఐ పి. వెంకట్ రెడ్డి, ఏఆర్ఎస్ఐ కె.మురళీధర్ సంగారెడ్డి జిల్లా అటాచ్‌మెంట్‌తో సీఏఆర్ హెడ్క్వార్టర్స్‌లో, ఏఆర్ఎస్ఐ ఎన్. కృష్ణ సీఏఆర్ హెడ్క్వార్టర్స్‌లో, ఏఎస్ఐ వి.వెంకట సూర్యనారాయణ రాజు ఈఓడబ్ల్యూ సైబరాబాద్‌లో, డి.రాములు మోకిల పోలీస్ స్టేషన్‌లో,అలాగే జి. అశోక్,బార్బర్, సీఏఆర్ హెడ్క్వార్టర్స్‌లో విధులు నిర్వహిస్తూ తమ పదవీ విరమణ పొందారు.వీరి సేవలను అధికారులు అభినందిస్తూ,భవిష్యత్తులో ఆరోగ్యంగా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ,డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి,డీసీపీ స్పెషల్ బ్రాంచ్ వై.వి.ఎస్. సుధీంద్ర, సైబర్ క్రైమ్స్ డీసీపీ టి.సాయి మనోహర్,విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కర్ణం, ఎస్‌బి ఏడీసీపీ రవికుమార్,వివిధ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# గత ఏడాది కాలంలో హైదరాబాద్ లో మినిమల్లీ ఇన్వాసివ్ గుండె శస్త్రచికిత్సలు

## - 34% గుండె శస్త్ర చికిత్సలు పెరిగాయి

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్‌లో అధునాతన గుండె శస్త్రచికిత్సలు గణనీయంగా పెరుగుతున్నాయి.తీవ్రమైన అయోర్టిక్ స్టెనోసిస్ (గుండె లోని ప్రధానకవాటం (బృహద్ధమని) ఇరుకై పోవటం)ఉన్న రోగులకు ట్రాన్స్‌క్యాథెటర్ అయోర్టిక్ వాల్వ్ రీప్లేస్‌మెంట్ ఒక ప్రాధాన్య చికిత్సగా ఆవిర్భవిస్తోంది. నగరంలో ఇప్పుడు ఏటా సుమారు 350 నుండి 400 టి ఏ వి ఆర్ శస్త్రచికిత్సలు జరుగుతున్నాయి,ఇది గత ఏడాదితో పోలిస్తే గణనీయమైన రీతిలో 34% పెరుగుదలను సూచిస్తుంది.బృహద్ధమని సన్నబడటం వల్ల కలిగే అయోర్టిక్ స్టెనోసిస్ అనే పరిస్థితి, 60 ఏళ్లు , అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారిలో ఎక్కువగా కనిపిస్తోంది. ఆయాసం, అలసట, ఛాతీలో అసౌకర్యం,తల తిరగడం వంటి లక్షణాలను తరచుగా విస్మరిస్తారు లేదా వృద్ధాప్యానికి ఆపాదించి నిర్లక్ష్యం చేస్తారు.ఈ హెచ్చరిక సంకేతాలను గుర్తించాలని వైద్య నిపుణులు నొక్కి చెబుతున్నారు.సంక్లిష్టమైన గుండె వ్యాధుల సంరక్షణలో



హైదరాబాద్ పురోగతి...సంక్లిష్టమైన గుండె సంబంధిత సమస్యలను నిర్వహించడంలో హైదరాబాద్ యొక్క పెరుగుతున్న నైపుణ్యానికి,అధునాతన వైద్య మౌలిక సదుపాయాలు,ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టులు,సర్జన్లు,ఇమేజింగ్ నిపుణులు, మరియు అనస్థీషియాలజిస్టులను ఒకచోట చేర్చే బహుళ-విభాగాల హార్ట్ టీమ్‌లు మద్దతు ఇస్తున్నాయి.ఈ సహకార విధానం వ్యక్తిగతీకరించిన చికిత్సా వ్యూహాలను, మెరుగైన వైద్య ఫలితాలను అందిస్తుంది.హైదరాబాద్‌లో, ముఖ్యంగా కవాట వ్యాధుల విషయంలో,అతి తక్కువ కోతతో చేసే గుండె చికిత్సా విధానాల దిశగా నిరంతర మార్పు కనిపిస్తోంది,అని ఏఐజి హాస్పిటల్,హైదరాబాద్‌కు చెందిన కార్డియాక్ క్యాత్ ల్యాబ్ డైరెక్టర్, ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ అనుజ్ కపాడియా అన్నారు.గతంలో శస్త్రచికిత్సకు అధిక ప్రమాదం ఉందని భావించిన రోగులకు చికిత్స అందించడానికి టి ఏ వి ఆర్ మాకు వీలు కల్పిస్తోంది.అదే సమయంలో,ఇది కోలుకునే సమయాన్ని, మొత్తం రోగి అనుభవాన్ని కూడా మెరుగుపరుస్తోంది.చికిత్సా విధానాల సంఖ్యలో పెరుగుదల, ఈ అధునాతన చికిత్సా పద్ధతులపై పెరుగుతున్న అవగాహనను,విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోంది.అని అన్నారు.ఆవిష్కరణల పై దృష్టి సారించటం, రోగి అవగాహన మెరుగుపరచటం, సకాలంలో చికిత్స అందించటం పై దృష్టి సారించటంతో, భారతదేశంలో గుండె వ్యాధుల చికిత్స పరంగా తదుపరి దశకు నాయకత్వం వహించడానికి హైదరాబాద్ సరైన స్థితిలో ఉంది.

## యూట్యూబ్ చూసి యువకుడు ఆవిష్కరణ

విద్యుత్ కోతలు అనేవి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఎప్పటికీ తీరని సమస్యలు. ముఖ్యంగా ఎడారి, సరిహద్దు ప్రాంతాల్లో ఈ ఇబ్బంది మరింత తీవ్రంగా ఉంటుంది. అందుకే రాజస్థాన్?కు చెందిన ఓ యువకుడు తన వినూత్న ఆవిష్కరణతో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా ముందడుగు వేశాడు. చిన్న ఆకారంలో, ఎక్కడైనా అమర్చుకునేందుకు వీలుగా ఉండేలా ఓ 'పోర్టబుల్ విండ్ టర్బైన్'ను రూపొందించాడు. ఇప్పుడు అతడి ఆవిష్కరణ దేశానికే కాకుండా విదేశాల్లోనూ ప్రశంసలు అందుకుంటోంది.విద్యుత్ కోతలకు పరిష్కారంగా,.. బాడ్?మేర్ జిల్లా సాంఖలీ గ్రామానికి చెందిన డూంగరసింహ్? సోఢా, 2006లో వచ్చిన వరదల సమయంలో విద్యుత్ కోతల వల్ల ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను దగ్గరగా చూశారు. అందుకే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనాలని సంకల్పించారు. దాంతో అతడు ఓ వినూత్న పరికరాన్ని రూపొందించారు. ఈ పోర్టబుల్ విండ్ టర్బైన్‌ను ఇంటి పైకప్పు, బాల్కనీ లేదా ఎక్కడైనా సులభంగా అమర్చుకునేలా తయారు చేశారు. ఒక కిలోవాట్ సామర్థ్యం గల ఈ టర్బైన్, గాలి బాగా వీస్తే రోజుకు 10 నుంచి 20 యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి చేయగలదని ఆయన తెలిపారు.

# సర్కారు పిల్లలు...చదువుల మల్లెలు

- పదవ తరగతిలో 99.55% శాతం ఫలితాలు
- ప్రైవేటు బడులతో పోటీపడిన తలకొండపల్లి మండల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు
- చుక్కాపూర్ మినహా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనూ 100 శాతం ఫలితాలు
- ఏటేటా పెరుగుతున్న విద్యార్థుల సక్సెస్ రేట్
- ఫలితాలపై తలకొండపల్లి మండల విద్యాశాఖ అధికారి చాంప్ల నాయక్ సంతోషం.

**తలకొండపల్లి, ఏప్రిల్30 (ప్రజాజ్యోతి):** సర్కారు బడిలో చదివే పిల్లలు అంటే సహజంగా చిన్నచూపు ఉంటుందని,ఆశించిన ఫలితాలు సాధించలేరనే అపోహ ఉంటుంది కానీ ఆ అనుమానాలను పటాపంచలు చేస్తూ...విజయమే లక్ష్యంగా సాధన చేసిన తలకొండపల్లి మండల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పది ఫలితాలలో 99.55% ఫలితాలను సాధించి భేష్ అనిపించారు.మండలంలో 10ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు,5 ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు 448 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా,అందులో 446 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.చుక్కాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు మాత్రమే అనారోగ్యం కారణంగా పరీక్షల్లో ఫెయిల్ అయినట్లు ఎంఈఓ చాంప్ల నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మండలంలో పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 99.55 శాతం ఫలితాలను సాధించడం పట్ల మండల విద్యాధికారి చాంప్ల నాయక్ సంతృప్తిని వ్యక్తం చేశారు.ఇందుకోసం కృషి చేసిన ఉపాధ్యాయులను,విద్యార్థులను ఆయన అభినందించారు.ఒకసారి పాఠశాలల వారీగా విద్యార్థుల ఫలితాలను పరిశీలించినట్లయితే

**ఫలితాలు ఇలా..**

తలకొండపల్లి మండల పరిధిలో కస్తూర్బా పాఠశాలతో కలుపుకొని మొత్తం 15 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి.పాఠశాలల వారీగా ఫలితాలను ఒక్కసారి పరిశీలించినట్లయితే తలకొండపల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో 72మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 72 మంది ఉత్తీర్ణత సాధించారు.మండల పరిధిలో కస్తూర్బా పాఠశాలలో 49మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 49మంది ఉత్తీర్ణత,చుక్కాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో 29మంది విద్యార్థులకు 27మంది ఉత్తీర్ణత,గట్టుఇప్పలపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 23మంది విద్యార్థులకు 23మంది ఉత్తీర్ణత,రాంపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో 17మంది విద్యార్థులకు 17మంది ఉత్తీర్ణత,వెల్జాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 40 మంది విద్యార్థులకు 40 మంది ఉత్తీర్ణత,వెల్జాల్ బాలికల పాఠశాలలో 20 మంది విద్యార్థులకు 20 మంది ఉత్తీర్ణత,చంద్రధన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 24 మందికి విద్యార్థులకు 24 మంది ఉత్తీర్ణత,పడకల్ జిల్లా పరిషత్ పాఠశాలలో 60 మంది విద్యార్థులకు 60 మంది ఉత్తీర్ణత,మండలంలోని ప్రైవేట్ పాఠశాలలోని విజేత హైస్కూల్లో 28 మంది విద్యార్థులకు 28 మంది ఉత్తీర్ణత,అక్షర హైస్కూల్‌లో 42 మంది విద్యార్థులకు 42 మంది ఉత్తీర్ణత,సాయి సహాస్ర హైస్కూల్లో 5 మంది విద్యార్థులకు 5 మంది ఉత్తీర్ణత,లిటిల్ స్కాలర్ హైస్కూల్‌లో 11 మంది విద్యార్థులకు 11 మంది ఉత్తీర్ణత,విశ్వ విజేత హైస్కూల్‌లో 20మంది విద్యార్థులకు 20మంది ఉత్తీర్ణత సాధించారు.

**పది మార్కులలోనూ పోటీయే..**

మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలోని జే.నిక్షిత (533),గట్టుఇప్పలపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని గీతాంజలి (564),వెల్జాల్ జిల్లా పరిషత్ పాఠశాలలోని లక్ష్మీ ప్రణతి (539),చంద్రధన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్.వర్షిక (528),పడకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్.అక్షిత (537),తలకొండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కె.సిందు (558),విజేత హైస్కూల్‌లో అన్వీ (532),అక్షర హైస్కూల్‌లో జి.ప్రగ్న (565),సాయి సహాస్ర హైస్కూల్‌లో ఎమ్.చెలాకి (556) ,లిటిల్ స్కాలర్ హైస్కూల్‌లో బి.మానస (558),విశ్వ విజేత హైస్కూల్‌లో ఎన్ దీన భార్గవి (536) మార్కులు సాధించారు.కానీ ఇటీవల విద్యా వ్యవస్థ మారిన నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా సక్సెస్ వైపు వేగంగా అడుగులు వేస్తూ ప్రైవేటు పాఠశాలలకు పోటీని ఇస్తున్నారు అనేందుకు ఈ ఫలితాలు ఒక ఉదాహరణగా చెప్పాలి.ప్రైవేటు పాఠశాల తరహాలో సదుపాయాలు,సౌకర్యాలు లేకపోయినప్పటికీ ఉన్న వనరులను ఉపయోగించుకొని చక్కగా చదివి మంచి ఫలితాలు సాధించి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అందరి అభినందనలను అందుకుంటున్నారని మండల విద్యా అధికారి చాంప్ల నాయక్ తెలిపారు.

# మేడేను విజయవంతం చేయండి

భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

----భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నర్రగిరి



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) :** అంతర్జాతీయ కార్మిక దినం మేడేను విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నర్రగిరి పిలుపునిచ్చారు. గురువారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..మేడే కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.141 వ మేడేను శంషాబాద్ మండలంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి రాజు, అధ్యక్షుడు నరేష్ నాయక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న రాంపూర్ గ్రామ సర్పంచ్

- పేదింటి ఆడపిల్ల వివాహానికి ఆడపడుచు కానుకగా రూ.10వేలు అందజేత
- అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న సర్పంచ్..



**తలకొండపల్లి,ఏప్రిల్ (30) (ప్రజాజ్యోతి);** ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికలలో (మెనుపెస్టులో భాగంగా) ఇచ్చిన మాట ప్రకారంగా రెండవ పథకం కింద ఆడపడుచు పెళ్లి కానుక రూ.10వేల రూపాయలు ప్రకటించి రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ అమలు చేస్తున్నారు.గురువారం తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన దన్నేడి జయమ్మ యొక్క కూతురు అనురాధ పెళ్లి కానుకగా రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ రూ.10వేల రూపాయలతో పాటు చీర సారేను ఆడపడుచు కానుకగా అందజేయడం జరిగింది.సహాయం పొందిన నిరుపేద కుటుంబ సభ్యులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు ముదిరాజ్,మాజీ సర్పంచ్ మణెమ్మ యాదయ్య,మాజీ ఎంపిటిసి భీమమ్మ యాదయ్య,హనుమాన్ దేవాలయ మాజీ చైర్మన్ సప్పిడీ జానయ్య,వార్డు సభ్యులు కాకి రాము,కటికెల మధు యాదవ్,సప్పిడి సునీత కృష్ణయ్య,దొరుబాయి లాలమ్మ జంగయ్య,మాజీ వార్డు సభ్యులు మీసాల ఆంజనేయులు నాయకులు నర్సింహా రెడ్డి, అర్జున్, చిల్కం శేఖర్, రొయ్యల మహేష్, రమేష్, రాజు, శ్రీకాంత్ ,శ్రీధర్, చింటూ, శివ,కృష్ణయ్య, అశోక్,అలివేలు,భీమమ్మా,బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.



# రోజ్ ఆపిల్ వేసవి కాలంలో ప్రత్యేకమైన పండు

కాలానుగుణంగా అనేక రకాల పండ్లు లభిస్తాయి. వేసవికాలం అనగానే అందరికీ ముందుగా మామిడిపండ్లు గుర్తుకువస్తాయి. కానీ మామిడిపండ్లు మాత్రమే కాకుండా వేసవికాలంలో అనేక రకాల ఇతర పండ్లు కూడా లభిస్తాయి. వాటిలో రోజ్ ఆపిల్ కూడా ఒకటి. రోజ్ ఆపిల్ లేదా సఫేద్ జామున్ వేసవి కాలంలో లభించే ప్రత్యేకమైన పండు. ఇది సుమారు 93 శాతం నీటిని కలిగి ఉండడంతో శరీరానికి సహజమైన హైడ్రేషన్‌ను అందిస్తుంది. దేశంలోని తూర్పు, దక్షిణ ప్రాంతాల్లో ఇది ఎక్కువగా కనిపించినప్పటికీ మార్కెట్లో ఇది తక్కువగా వినియోగంలో ఉంది. ఈ పండులో తక్కువ క్యాలరీలు (10 గ్రాములకు 25–30 క్యాలరీలు) ఉండటం వల్ల దీన్ని తేలికపాటి ఆహారంగా పరిగణిస్తారు. అంతేకాకుండా ఫైబర్ సమృద్ధిగా ఉండటం వల్ల జీర్ణక్రియకు మేలు చేస్తుంది. విటమిన్ సి, పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు వంటి సూక్ష్మపోషకాలు శరీర రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి.



**శరీరాన్ని చల్లబరిచేందుకు..**

రోజ్ ఆపిల్ పండు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంటుంది. ఇది శరీర ఉష్ణోగ్రతను తగ్గించే బ్లడ్ కూలెంట్ గా సంప్రదాయ వైద్యంలో ఉపయోగంలో ఉంది. వేసవిలో దాహాన్ని తగ్గించి, శరీర ద్రవ సమతుల్యతను నిలబెట్టడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. తక్కువ క్యాలరీలు, అధిక ఫైబర్ కారణంగా బరువు నియంత్రణలో కూడా ఉపయోగపడుతుంది. అలాగే ఇది స్వల్ప విరేచన లక్షణాలతో జీర్ణ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. దేశంలో అధిక ఉష్ణోగ్రతలు (40 డిగ్రీల సెల్సియస్‌కు పైగా) నమోదయ్యే వేసవిలో డీహైడ్రేషన్ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో సహజ పండ్ల వినియోగం ముఖ్యమవుతుంది. ప్యాకేజ్డ్ జ్యూసులు, చక్కెర పానీయాల బదులు రోజ్ ఆపిల్ వంటి పండ్లు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయంగా నిలుస్తాయి. అయినప్పటికీ ఇది అన్ని ప్రాంతాల్లో సులభంగా లభ్యం కాకపోవడం ఒక సమస్యగా ఉంది.

## ఎలాగైనా తీసుకోవచ్చు..

రోజ్ ఆపిల్‌ను తినే విధానాలు కూడా సులభంగా ఉంటాయి. దీనిని చల్లగా నేరుగా తినవచ్చు. ఫ్రూట్ సలాడ్‌లో నిమ్మరసం లేదా ఉప్పుతో కలిపి తీసుకోవచ్చు. మింట్, కీరదోసతో కలిపి స్మూతీగా కూడా తయారు చేసుకోవచ్చు. అయితే పండిన, పాడైన పండ్లను తప్పనిసరిగా నివారించాలి. అయితే, అధిక మోతాదులో తీసుకుంటే కొన్ని దుష్ప్రభావాలు కూడా కలుగుతాయి. జీర్ణ సమస్యలు, పొట్ట నొప్పి, విరేచనాలు వచ్చే అవకాశం ఉంటుంది. కొంతమందిలో అలర్జీ ప్రతిచర్యలు కూడా కనిపిస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలపై ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయి. అందువల్ల మధుమేహ రోగులు జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా గింజలను తినడం హానికరం అవుతుంది. ఇక పండులోని గుజ్జును మాత్రమే తీసుకోవడం మంచిది. రోజ్ ఆపిల్ పండు వేసవిలో శరీరానికి తేమను అందించే సహజ ఆహారం. అయితే దీనిని పరిమిత మోతాదులో, జాగ్రత్తలతో తీసుకుంటేనే పూర్తి ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు.

# గ్యాస్, అజీర్తి, మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలను తగ్గించే మిశ్రమం ఇది..



ఉదయం నిద్ర లేవగానే పొట్ట ఉబ్బరం, గ్యాస్, భారంగా అనిపించడం వంటి జీర్ణ సమస్యలు చాలా మందిని వేధిస్తుంటాయి. చాలా మంది ఈ సమస్యలకు మందులు వాడుతూ ఉంటారు. అయితే రోజంతా ఉత్సాహాన్ని తగ్గించే ఈ సమస్యలకు క్లిష్టమైన డైట్‌లు లేదా సప్లిమెంట్స్ అవసరం ఇకపై అవసరం పడకపోవచ్చు. సాధారణంగా ఇంట్లో లభించే కొన్ని పదార్థాలతోనే ఈ సమస్యలను తగ్గించుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. అరటి పండు, నిమ్మరసం, రాక్ సాల్ట్ (సేంద్రీయ ఉప్పు) ను ఉపయోగించి ఈ సమస్యల నుండి చాలా సులభంగా బయటపడవచ్చు. ఈ మిశ్రమాన్ని ఉదయం ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల జీర్ణక్రియ సహజంగా ప్రారంభమవుతుంది. ఇది పొట్టపై ఒత్తిడి లేకుండా, నెమ్మదిగా జీర్ణవ్యవస్థను చురుకుగా చేస్తుంది.

**తయారు చేయడం ఇలా..**

అంతేకాకుండా ఈ మిశ్రమాన్ని తయారు చేయడం కూడా చాలా సులభం. కొంచెం గట్టిగా ఉన్న అరటి పండును తీసుకుని, దానిపై తాజా నిమ్మరసం పిండాలి. తర్వాత కొద్దిగా రాక్ సాల్ట్ చల్లి కలిపి తీసుకోవాలి. ఈ మూడు పదార్థాలు కలిపి ఒక ప్రభావవంతమైన జీర్ణవ్యవస్థ–ఫ్రెండ్లీ ఆహారంగా పనిచేస్తాయి. వీటిని కలిపి తీసుకోవడం వల్ల రాత్రి సమయంలో ఏర్పడే ఉబ్బరం తగ్గే అవకాశం ఉంటుంది. అలాగే గ్యాస్ సమస్యలు తగ్గి, మలబద్ధకం నుంచి బయట పడవచ్చు. జీర్ణక్రియ మెరుగుపడటంతోపాటు జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా సమతుల్యం కాపాడటానికి కూడా ఇది సహాయపడుతుంది. అరటి పండులో ఉండే ప్రీబయోటిక్ ఫైబర్ గట్ (జీర్ణ వ్యవస్థ)లో ఉండే మంచి బ్యాక్టీరియాను పెంచుతుంది. ఇది మలవిసర్జనను సులభతరం చేస్తుంది. నిమ్మరసం జీర్ణరసాల ఉత్పత్తిని పెంచి ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. రాక్ సాల్ట్ పొట్టలో ఆమ్ల ఉత్పత్తిని సపోర్ట్ చేసి గ్యాస్, ఉబ్బరం తగ్గించడంలో సహాయపడుతుంది.

**ఏ సమయంలో..**

ఈ మిశ్రమాన్ని ఉదయం ఖాళీ కడుపుతో తీసుకోవడం ఉత్తమం. ఇలా తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ రోజును సహజంగా ప్రారంభిస్తుంది. అవసరమైతే కొన్ని నానబెట్టిన బాదం పప్పులతో కలిపి తీసుకోవచ్చు, ఇది శక్తి స్థాయిలను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. అయితే, అరటి పండు చాలా ముదురు కాకుండా కొద్దిగా గట్టిగా ఉన్నదాన్ని ఎంపిక చేయడం మంచిది. అలాగే ఏదైనా జీర్ణ సమస్యలు ఎక్కువగా ఉంటే వైద్యులను సంప్రదించడం అవసరం. చిన్న చిన్న ఆహారపు అలవాట్లు కూడా రోజువారీ జీర్ణక్రియపై పెద్ద ప్రభావం చూపిస్తాయి. ఈ సులభమైన మిశ్రమాన్ని అలవాటు చేసుకుంటే పొట్ట తేలికగా ఉండటమే కాకుండా, రోజంతా సౌకర్యంగా అనిపిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

# వేసవి తాపానికి లేజీ డ్రింక్



మండే ఎండల్లో కేవలం నీళ్లు మాత్రమే తాగితే చాలదు. శరీరానికి అవసరమైన ఎలక్ట్రోలైట్స్ కూడా అందాలి. అందుకే.. ఇప్పుడు చాలామంది 'లేజీ డ్రింక్' వెంట పడుతున్నారు. సాధారణ నీటి కంటే 10 రెట్లు ఎక్కువ హైడ్రేషన్ అందించే ఈ డ్రింక్‌ను చాలా సులభంగా తయారు చేసుకోవచ్చు.

**కావలసిన పదార్థాలు**

నీటిలో నానబెట్టిన సబ్జా గింజలు: ఒక టేబుల్ స్పూన్ నీళ్లు/ కొబ్బరి నీళ్లు: ఒక గ్లాసు. నిమ్మరసం: ఒక టీస్పూన్ చక్కెర/ తేనె/ తాటి బెల్లం : రుచికి సరిపడా పుదీనా ఆకులు: నాలుగైదు

**తయారీ విధానం**

నానబెట్టిన సబ్జా గింజలను గ్లాసు నీటిలో వేయాలి. అందులో నిమ్మరసం, తేనె వేసి బాగా కలపాలి. చలవ కోసం పైన పుదీనా ఆకులు వేసి చల్ల చల్లగా తాగేయడమే!

**ఎన్నో ప్రయోజనాలు**

వేసవి తాపానికి 'సబ్జా గింజలు' సమర్థంగా చెక్ పెడతాయి. వాటి బరువు కంటే 10–12 రెట్లు ఎక్కువ నీటిని పీల్చుకుంటాయి. అందుకే.. సబ్జా గింజలతో చేసే డ్రింక్ శరీరానికి గంటల తరబడి హైడ్రేషన్ అందిస్తుంది. ఇక శరీరంలోని అంతర్గత వేడిని తగ్గించడంలోనూ ఇవి ముందుంటాయి. నిమ్మరసం, కొబ్బరి నీళ్లు కలపడం వల్ల సోడియం, పొటాషియం లాంటి ఎలక్ట్రోలైట్స్ కూడా శరీరానికి అందుతాయి. ఎండ వల్ల వచ్చే అలసటను తగ్గిస్తాయి. అంతేకాదు, రెగ్యులర్‌గా వాడుకునే వాటర్ బాటిల్‌లో కొన్ని సబ్జా గింజలను వేసుకుంటే చాలు. ఆ రోజంతా ఎక్కడికి వెళ్లినా ఆ నీటిని తాగుతూ హైడ్రేటెడ్‌గా ఉండవచ్చు. మధ్యాహ్నం ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు, వర్కవుట్స్ చేసిన తర్వాత ఈ నీటిని తాగితే తక్షణ శక్తి లభిస్తుంది.


## పెదవులు తరచూ పొడిబారుతున్నాయా.. అయితే ఈ చిట్కాలను పాటించండి



ముఖం అందంగా కనిపించడంలో పెదవులు కూడా ముఖ్య పాత్ర పోషిస్తాయి. పెదవుల అందాన్ని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కూడా చాలా ముఖ్యం. అయితే కొన్నిసార్లు పెదవులకు సంబంధించిన సమస్యలు కూడా తలెత్తూ ఉంటాయి. వాటిలో పెదవులు పొడిబారడం కూడా ఒకటి. ఈ సమస్యను చాలా మంది ఎదుర్కొనే ఉంటారు. పెదవులు పొడిబారడం (ణతీఎ ౫ఆఱూం) చాలా మందిని వేధించే సాధారణ సమస్య. చల్లని వాతావరణం, ఎండ తీవ్రత, నీటి లోపం, తరచుగా పెదవులను నాలుకతో తడి చేయడం, కొన్ని కాస్మెటిక్ ఉత్పత్తులలో ఉండే రసాయనాలు ఈ సమస్యకు ప్రధాన కారణాలుగా ఉంటాయి. ముఖ్యంగా దాల్చిన చెక్క, సిట్రస్, మింట్, మెంతోల్, కర్పూరం వంటి పదార్థాలు కలిగిన ఉత్పత్తులు పెదవుల పొడిబార్పును మరింత పెంచుతాయి. అయితే డెర్మటాలజిస్ట్ లు సూచించినట్లుగా పెదవులు పొడిబారడాన్ని తగ్గించడానికి కొన్ని సులభమైన చిట్కాలు పాటిస్తే మంచి ఫలితాలు పొందవచ్చు. పెదవుల పొడాబారడాన్ని తగ్గించే సులభమైన చిట్కాల గురించి వారు వివరిస్తున్నారు. లిప్ బామ్‌ను నేరుగా అప్లై చేయకుండా ముందు స్వల్పంగా మాయిశ్చరైజర్‌ను రాయడం మంచిది. ఇది పెదవుల తేమను రక్షించడంలో సహాయపడుతుంది. అలాగే పెదవులను తరచుగా నాలుకతో తడి చేయడం ఒక చెడు అలవాటు. తాత్కాలికంగా తేమ ఇచ్చినట్టు అనిపించినా, ఇది సహజమైన ఆయిల్స్‌ను తొలగించి మరింత పొడిబార్పుకు దారి తీస్తుంది. దీంతో ఒక చక్రంలా సమస్య పెరుగుతుంది. మ్యాట్ లిప్‌స్టిక్‌లను, ముఖ్యంగా ఎక్కువసేపు ఉండే డార్క్ షేడ్స్‌ను నివారించాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇవి ఎక్కువగా వాక్స్, పౌడర్ కలిగి ఉండటంతో పెదవులను మరింత పొడిగా మార్చే అవకాశం ఉంటుంది. బదులుగా గ్లోసీ లేదా ఇతర షేడ్స్‌ను ఉపయోగించడం మంచిది. అలాగే మొటిమల చికిత్స కోసం వాడే జెల్స్ (ఎవఅఓశీఎశ్రీ జూవతీశీఞఅఎవ, ఖ్రీఅఎఓఎశ్రీఅఎ ఖఎఱఅ వంటి పదార్థాలు కలిగినవి) పెదవుల దగ్గర ఉపయోగించకూడదు. ఇవి చర్మంలోని ఆయిల్‌ను తగ్గించడానికి రూపొందించబడినవి కాబట్టి పెదవులకు చాలా కఠినంగా ఉంటాయి. రాత్రిపూట పెదవుల సంరక్షణ చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. నిద్రకు ముందు మాయిశ్చరైజర్‌ను రాసి, దాని పై పలుచని పెట్రోలియం జెల్లీ పొర వేస్తే ఉదయానికి పెదవులు తేమగా, మృదువుగా మారుతాయి. ఇటువంటి సులభమైన చిట్కాలను పాటించడం ద్వారా పెదవుల పొడిబార్పును తగ్గించుకోవచ్చు. సరైన సంరక్షణతో పెదవులు ఆరోగ్యంగా, చక్కగా కనిపిస్తాయని నిపుణులు తెలియజేస్తున్నారు.

# తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణం చేపట్టే

# కార్యాచరణ వేగవంతం



**హైదరాబాద్ :** తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణం చేపట్టే కార్యాచరణ వేగవంతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి తో పాటు నీటి పారుదల శాఖకు చెందిన సీనియర్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎంత ఎత్తున నిర్మించాలి, ఎంత ఎత్తులో నిర్మిస్తే ఎంత నీటిని వినియోగించుకునే వీలుందని సమావేశంలో అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు.ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కోసం తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే దాదాపు 11 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని, కొన్ని ప్రాంతాల్లో కాల్వల నిర్మాణం కూడా జరిగింది. 71.5 కిలోమీటర్ల మేరకు కెనాల్ వర్క్ జరిగిందని అధికారులు వివరించారు. 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే కనీసం 100 టీఎంసీల నీటిని వినియోగించుకునే వీలుంటుందని, తెలంగాణ ప్రయోజనాలు నెరవేరుతాయని సూచించారు. ఇప్పటికే పూర్తయిన నిర్మాణాలన్నిటిని సద్వినియోగం చేసుకునేందుకు 150 మీటర్ల ఎత్తున బ్యారేజీ నిర్మించాలని నిపుణులు సూచించారు.గతంలో జరిగిన చర్చల ప్రకారం మహారాష్ట్ర 148 మీటర్ల ఎత్తు నిర్మించేందుకు అంగీకరించిందని, 152 మీటర్ల ఎత్తు నిర్మిస్తే మహారాష్ట్ర పరిధిలో ముంపు ప్రభావం ఉంటుందని మధ్యేమార్గంగా 150 మీటర్ల ఎత్తు నిర్మిస్తే తక్కువ ఖర్చుతో నీటిని తీసుకునే వీలుందని ఇంజనీరింగ్ నిపుణులు సూచించారు.తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణం చేపడితే ఆదిలాబాద్‌తో పాటు తెలంగాణలో మెట్ట ప్రాంతాల రైతులకు సాగు, తాగు నీటిని అందించవచ్చని, అలాగే, తక్కువ ఖర్చుతో గ్రావిటీపై శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్‌కు నీటిని తరలించేందుకు వీలుంటుందని ముఖ్యమంత్రి చెప్పారు.ప్రాజెక్ట్ ప్రాధాన్యత దృష్ట్యా వెంటనే మహారాష్ట్రతో సంప్రదింపులు జరపాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే మహారాష్ట్రలో పెద్దగా ముంపు ప్రభావం ఉండదని, ఎక్కడైనా ముంపు వాటిల్లితే పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.మహారాష్ట్రలో బీజేపీ అధికారంలో ఉన్నందున ఆ ప్రభుత్వాన్ని ఒప్పించి తెలంగాణ ప్రయోజనాలను కాపాడాలని కోరుతూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి వెంటనే లేఖ రాయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి సూచించారు.తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మించాల్సిన అవసరం ఉన్నందున మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని కిషన్ రెడ్డి కి తెలంగాణ రైతుల తరఫున కూడా విజ్ఞప్తి చేయాలని చెప్పారు.

## మెడికల్ మాఫియా అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

### ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా సమితి డిమాండ్



**నరసరావుపేట :** పల్నాడు జిల్లాలో జరుగుతున్న మెడికల్ మాఫియా అక్రమాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అఖిల భారత యువజన సమాఖ్య పల్నాడు జిల్లా సమితి ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణంలోని జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ కార్యాలయము ఎదుట నిరసన వ్యక్తం చేసి కార్యాలయం సిబ్బందికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ంఎజఈ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు మహంకాళి సుబ్బారావు,సుభాని మాట్లాడుతూ జిల్లాలో ఈ మధ్యకాలంలో హాస్పిటల్స్ మరియు కొంతమంది మెడికల్ స్టోర్లు ప్రభుత్వ నిబంధనలు పూర్తిగా ఉల్లంఘిస్తూ, ధనార్జన ధ్యేయంగా నకిలీ మందులు అమ్ముతున్నారని ఈ విషయం డ్రగ్ అధికారులకు తెలిసిన నిమ్మకు నీరెత్తినట్లు గా వ్యవహరిస్తున్నారని వారన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులు ప్రజారోగ్యాన్ని సేవగా భావించకుండా వ్యాపారంగా మార్చి దోపిడికి పాల్పడుతున్నారని వారన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల బలహీనతను ఆసరాగా చేసుకొని అవసరానికి మించిన బిల్లులు వేయటం, అవసరంలేని పరీక్షలు మరియు చికిత్సలు చేయించడం ద్వారా వారి ఆర్థిక పరిస్థితిని దెబ్బతిస్తున్నారు. ఇక మరోవైపు జిల్లాలో కొంతమంది మెడికల్ స్టోర్లు చట్టాలను పక్కనపెట్టి ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తుమందుల విక్రయం, అనుమతి లేని అబార్షన్ మాత్రల రహస్య అమ్మకాలు లైసెన్స్ లేకుండా మెడికల్ షాపులు నిర్వహణ వంటి అక్రమాలకు పాల్పడుతున్నారు అని అన్నారు. ఈ పరిస్థితి సాధారణ ప్రజల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతుంది. కాబట్టి ఈ సమస్యను అత్యవసరంగా పరిగణించి చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు. లైసెన్స్ లేని మెడికల్ స్టోర్లను తక్షణమే సీజ్ చేయాలి. అన్ని మెడికల్ షాపులు, ప్రైవేట్ హాస్పిటల్స్ పై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలి, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చట్టపరమైన చర్య తీసుకోవాలి, మెడికల్ షాపులో రికార్డులు సక్రమంగా నిర్వహిస్తున్నారా అనేదానిపై అధికారులు పరిశీలన చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మేకపోతుల నాగేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు మల్లికార్జున, నాగరాజు, బొంత పృథ్వి, కె.దుర్గా, జగదీష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక అవగాహన సదస్సు




**సిద్దిపేట :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో మహిళా భద్రత మరియు గృహ హింస నివారణపై గురువారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ కుషాల్కర్ మరియు అడిషనల్ డీసీపీ ఏఆర్ సుభాష్ చంద్రబోస్ హాజరయ్యారు. సదస్సులో ముఖ్యాంశాలు: సదస్సును ఉద్దేశించి అడిషనల్ డీసీపీ కుషాల్కర్ మాట్లాడుతూ. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలను వివరించారు. మహిళల రక్షణ కోసం ఉన్న వివిధ చట్టాల గురించి, ముఖ్యంగా గృహ హింస నిరోధక చట్టం మరియు వేధింపులకు వ్యతిరేకంగా ఉన్న సెక్షన్ల గురించి అవగాహన కల్పించారు. మహిళలు ఆపదలో ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, 'షీ టీమ్స్' సేవలు మరియు డయల్ 100 వినియోగంపై సూచనలు చేశారు. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన బాల్య వివాహాలు, సైబర్ వేధింపులు మరియు వరకట్న వేధింపుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. సమాజంలో ఆడ, మగ ఇద్దరూ సమానమేనని, మహిళలకు గౌరవం లభించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమని ఆయన స్పష్టం చేశారు.ప్రతి మహిళ తన హక్కులను తెలుసుకోవాలి. భయం వీడి సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావాలి. మహిళల భద్రతకు సిద్దిపేట పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటామని అడిషనల్ డీసీపీ అడ్మిన్ కుశాల్కర్ తెలియజేశారు. అనంతరం మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయడం జరిగినదని. ఈ సదస్సులో స్థానిక పోలీసు అధికారులు ఏసిపి రవీందర్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, టు టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ , ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎబి. దుర్గా, న్యాయవాది రోహిణి, డిప్యూటీ డిఆర్డిఓ సుదీర్ బాబు, స్నేహిత ఎన్జీవో ఆర్గనైజేషన్ వసంత మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## రేణుక ఏడాదిన్నరలో ముగ్గురిని మార్చింది..

### పైగా ప్రైవేట్ వీడియోలు.. కన్నీళ్లు పెట్టిస్తున్న భర్త లెటర్..

**హైదరాబాద్ :** నా భార్య రేణుకకు ఏలోటు రాకుండా చూసుకున్నా.. కానీ.. ఆమె ఏడాదిన్నరలోనే ముగ్గురితో వివాహేతర సంబంధం పెట్టుకుంది.. అంతేకాకుండా.. ప్రైవేట్ వీడియోలను రికార్డు చేసుకోగా.. ఓ లవర్ దానిని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశాడు. ఆ దారుణాలను చూసి నేను ఎలా తట్టుకోగలగాలి.. అసలు రేణుకకు అసలు ఏం కావాలి.. ప్రేమ నా లేక శృంగారమా..? " అంటూ ఓ భర్త.. ఏకంగా 19 పేజీల సూసైడ్ నోట్ రాసి.. ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య అరాచకాలకు మరో భర్త బలైపోయిన సంఘటన హైదరాబాద్ నగరంలో సంచలనంగా మారింది. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సీతారాం ఆ లేఖలో ప్రస్తావించిన విషయాలు సంచలనంగా మారాయి.. ఏ అమ్మాయి కూడా అలా చేయవద్దంటూ సీతారాం తన వేదనను లేఖ రూపంలో పంచుకున్నాడు. ఏపీలోని మార్కాపురానికి చెందిన సీతారాం, నంద్యాలకు చెందిన రేణుకకు 2018లో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. బాచుపల్లిలో నివాసం ఉండేవారు.. ఈ క్రమంలోనే.. భార్య వివాహేతర సంబంధాలు బయటపడటం, ఇన్‌స్టాలో వీడియోలు బయటపడటంతో ఫిబ్రవరిలో ట్యాంక్‌బండ్ లో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.అయితే.. సీతారాం తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా సంచలన విషయాలు వెలుగుచూశాయి. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సీతారాం రాసిన 19 పేజీల సూసైడ్ లేఖను స్వాధీనం చేసుకున్నారు.తన భార్య వివాహేతర సంబంధాలే తన చావుకు కారణం అంటూ సీతారాం లేఖలో ప్రస్తావించాడు.. 19 పేజీల్లో రేణుక వివాహేతర సంబంధాలపై పూర్తి విషయాలు రాశాడు.. రేణుక ముగ్గురితో వివాహేతర సంబంధం పెట్టుకుందని.. ఏడాదిన్నరలోనే ముగ్గురితో వివాహేతర సంబంధం నడిపిందని తెలిపాడు. ఒకరితో ప్రైవేట్‌గా ఉన్న సమయంలో ఆ వీడియోలను రికార్డ్ చేసిందని తెలిపాడు.."ఒక అమ్మాయి ప్రైవేట్ వీడియోలను రికార్డ్ చేయడం ఏంటి? రమణ అనే వ్యక్తి ఆ వీడియోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు.. అవి చూసి నేను ఎలా తట్టుకోవాలి? అవి చూశాకే తెలిసింది నా భార్య నిజస్వరూపం.. నా భార్యకు ఏలోటు రాకుండా చూసుకున్నా.. కానీ ఆమె నాకు నమ్మక ద్రోహం చేసింది".. అంటూ సూసైడ్ లెటర్‌లో సీతారాం ఆవేదన వ్యక్తంచేశాడు.. తాను ఇంట్లో లేని సమయంలో రమణ పలుమార్లు ఇంటికి వచ్చి రేణుకతో గడిపాడని.. అసలు రేణుకకు ఏం కావాలి.. అంటూ ఆ లేఖలో ప్రశ్నించాడు సీతారాం..కాగా.. ఈ ఏడాది ఫిబ్రవరిలో హుస్సేన్ సాగర్‌లో దూకి ఆత్మహత్య చేసుకున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సీతారాం రాసిన సూసైడ్ నోట్ ఆధారంగా పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ సూసైడ్ కేసులో ఇప్పటికే ముగ్గురు అరెస్టయ్యారు. రేణుకతో పాటు ఆమె ఇద్దరు లవర్స్ రమణారెడ్డి, శ్రవణ్ అరెస్ట్ అయినట్లు పోలీసులు తెలిపారు.

# ఉద్యోగుల భద్రత సైబర్, లింగ సమానత్వం,నేరాలపై అప్రమత్తత అవసరం




**వనపర్తి :** భరోసా, ఏహెచ్‌టీయూ, షీ టీం, సైబర్ క్రైం, సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన సైబర్ నేరాలు, లింగ వివక్ష, వేధింపుల నివారణపై సూచనలు భరోసా, ఏహెచ్‌టీయూ, షీ టీం సంయుక్త ఆధ్వర్యంలో ఉద్యోగులకు అవగాహన సమాజంలో సురక్షిత వాతావరణం నెలకొనాలంటే ప్రతి ఉద్యోగి అప్రమత్తంగా ఉండాలని కార్యాలయాల్లో లింగ సమానత్వం, మహిళల గౌరవం ప్రతి సంస్థ బాధ్యతగా భావించాలని వనపర్తి డీసిఆర్బి డీఎస్పీ, బాలాజీ నాయక్ అన్నారు.ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల భద్రత, రక్షణ, మాదకద్రవ్యాల వ్యతిరేక సంక్షేమ వారోత్సవాలలో భాగంగా బుధవారం 3వ రోజు కార్యక్రమం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భరోసా, ఏహెచ్‌టీయూ, షీ టీం సంయుక్తంగా ఉద్యోగులు, సిబ్బంది మరియు సంస్థల ప్రతినిధులకు లింగ సమానత్వం, సైబర్ నేరాలు, వేధింపుల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఉద్యోగి అప్రమత్తంగా ఉండటం అత్యంత అవసరం. తెలియని లింకులు, కాల్స్, మెసేజ్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలి. కార్యాలయాల్లో మహిళలపై ఎటువంటి వేధింపులు జరిగినా వెంటనే ఫిర్యాదు చేయాలని, లింగ సమానత్వం ప్రతి సంస్థలో అమలు కావాలని కోరుతున్నాము. సురక్షితమైన పని వాతావరణం ఏర్పడితేనే సంస్థలు అభివృద్ధి సాధిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్,మల్లికార్జున్, ఏ హెచ్ టి యు ఎస్సై,అంజద్, సైబర్ క్రైమ్ ఎస్సై,రవి ప్రకాష్, భరోసా కోఆర్డినేటర్, శిరీష, షీ టీం సిబ్బంది, శ్రీనివాసులు, శ్రీశైలం, యాజిరెడ్డి,సైబర్ క్రైం, సిబ్బంది, విజయ్, లోకేష్, పవన్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కోహెడ మండల కేంద్రంలో మండల

## కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం:

### ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్




కోహెడ : మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆఫ్ లైన్ నుండి ఆన్ లైన్ కి ఉండడం వల్ల రైతులకు ఇబ్బందులు రావడం వల్ల మళ్ళీ ఆఫ్ లైన్ లో కొనుగోలు కేంద్రాలు జరుగుతున్నాయి.కాంగ్రెస్ పార్టీ రైతులకు మనం అండగా ఉన్నామని తెలియడానికి ఐదుగురు సభ్యులతో కమిటీ వేస్తున్నాం.గ్రామాల్లో తాగునీరు సరఫరా లో ఇబ్బందులు రాకుండా చూసే బాధ్యత మనది అధికారులతో సమన్వయం చేయడానికి ఈ అంశం మీద ఐదుగురు సభ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేస్తున్నాం.ప్రభుత్వం పాఠశాలల్లో పదవ తరగతి ఫలితాల్లో మంచి అత్యుత్తమ ఫలితాలు వచ్చాయి మనమంతా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నాం.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి బడి బాట కార్యక్రమంలో భాగంగా అడ్మిషన్ల సంఖ్య పెంచేలా ఒక కమిటీ ఏర్పాటు చేయాలి.ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటెల చర్యలు తీసుకోవాలికోహెడ మండలంలో ప్రతి గ్రామంలో ఆర్వీఎం మెడికల్ కాలేజీ ద్వారా హెల్త్ క్యాంప్ లు ఏర్పాటు చేస్తున్నాం అందరూ ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలి.గ్రామాల్లో ప్రతి బూత్ లో బిఎల్ఏ నియమించాలి ఓట్ల సవరణ సర్ ద్వారా బీజేపీ అధికారంలో లేని రాష్ట్రాల్లో లక్షల సంఖ్యలో ఓట్లు తొలగిస్తున్నారు.తొలగించే ఓట్లు జాగ్రత్తగా పరిశీలించారు దొంగ ఓట్లు వచ్చిన అధికారుల దృష్టికి తీసుకోవాలి.ఈ సమావేశంలో గ్రామాలు వేరు వేరుగా కూర్చొని సమావేశం ఏర్పాటు చేసుకొని గ్రామాల సమస్యలు,పెండింగ్ పనులు అంశాలు చెప్పడంతో పాటు ఐదు అంశాలపై ఐదుగురు సభ్యులతో కమిటీ ఇవ్వాలి.గ్రామాల్లో,మండలాల్లో పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకోవాలిప్రజా పాలన ప్రభుత్వం లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకోవాలి. ఈ సమావేశంలో పీసీసీ జనరల్ సెక్రటరీ సౌజన్య,మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మలా జయరాజ్, కోహడ సర్పంచ్ బండెల సుజాత-బాలకిషన్ వివిధ గ్రామాల సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులు,ఇతర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులతో సత్తా చాటిన వనపర్తి విద్యాసంస్థలు



**వనపర్తి :** పదో తరగతి ఫలితాలలో వనపర్తి పట్టణంలోని పలు విద్యాసంస్థల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి మరోసారి తమ ప్రతిభను చాటారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విద్యార్థుల ను అభినందించారు. అనుస్ అకాడమీలో చదువుతున్న టిఆర్ఎస్వి నాయకులు భాగ్యరాజ్ కుమార్తె అక్షర 547/600 మార్కులు సాధించి మంచి ప్రతిభ కనబరిచింది. వనపర్తి టౌన్ ఫస్ట్‌గా, జిల్లా సెకండ్‌గా డా. సీ.వి. రామన్ టాలెంట్ స్కూల్ విద్యార్థిని ఎ. సంజన 582/600 మార్కులతో అద్భుత ఫలితం సాధించింది. సీ.వి. రామన్ టాలెంట్ స్కూల్ చెందిన మరో విద్యార్థిని మదిహ 564/600 మార్కులు సాధించి ప్రతిభను చాటింది. ఈ సందర్భంగామాజీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహమే ఈ విజయాలకు కారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, ప్రేమ్ నాథ్ రెడ్డి, నాగన్న యాదవ్, నరసింహ,కౌన్సిలర్ శ్రీకర్ గౌడ్, సుబ్బు నందిమల్ల, సయ్యద్ జమీల్, అలీమ్, వంశీ, కుమార్, సంతోష్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు

## బిజినెస్

### రిలయన్స్ రిటైల్ చేతికి ప్రియాంక చోప్రా అనోమలి





రిలయన్స్ రిటైల్ లిమిటెడ్ సంస్థ.. ప్రియాంక చోప్రాకు చెందిన గ్లోబల్ హెయిర్‌కేర్ బ్రాండ్ 'అనోమలి'ని, దాని ట్రేడ్‌మార్క్‌లు, బ్రాండ్ ఆస్తులు, డిజిటల్ ప్రాపర్టీలతో సహా కొనుగోలు చేసినట్లు ప్రకటించింది. దీనికి సంబంధించిన ట్వీట్ కూడా కంపెనీ తన ఎక్స్ ఖాతాలో వెల్లడించింది. అనోమలి కొనుగోలు.. రిలయన్స్ రిటైల్ బ్యూటీ పోర్ట్‌ఫోలియోను గణనీయంగా విస్తరించనుంది. అంతేకాకుండా, భారతదేశంలో మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా సంస్థ తన వృద్ధిని సాధించే బ్రాండ్‌లను నిర్మించి, విస్తరించాలనే దాని నిబద్ధతను కూడా ఇది బలపరుస్తుంది. అనోమలి బ్రాండ్‌ను 2021లో ప్రముఖ నటి, వ్యాపారవేత్త ప్రియాంక చోప్రా ప్రారంభించారు. ఇది అందుబాటు ధరలో లభించే ఒక పాపులర్ హెయిర్‌కేర్ బ్రాండ్. ప్రారంభం నుంచే అత్యధిక ప్రజాదరణ పొందిన ఈ బ్రాండ్.. కొద్ది కాలంలోనే బలమైన అంతర్జాతీయ ఉనికిని ఏర్పరచుకుంది. ఈ కొనుగోలుతో రిలయన్స్ రిటైల్ తమ బ్యూటీ అండ్ పర్సనల్ కేర్ రంగంలో ఉన్న పోర్ట్‌ఫోలియోను మరింత విస్తరించింది. ఈ సంస్థ ఇప్పటికే భారతదేశంలో పెద్ద రిటైల్ నెట్‌వర్క్, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను కలిగి ఉంది. ముఖ్యంగా టీరా వంటి ఓమ్నీచానల్ బ్యూటీ ప్లాట్‌ఫారమ్ ద్వారా వినియోగదారులకు విభిన్న బ్రాండ్లను అందిస్తోంది. ఇప్పుడు అనామలీ కూడా ఈ వ్యవస్థలో చేరడంతో, బ్రాండ్ మరింత వేగంగా విస్తరించే అవకాశం ఉంది. రిలయన్స్ రిటైల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇషా అంబానీ ఈ కొనుగోలు గురించి మాట్లాడుతూ.. అనోమలి తమ బ్యూటీ పోర్ట్‌ఫోలియోలో ఒక ముఖ్యమైన భాగమవుతుందని చెప్పారు. ప్రత్యేకంగా భారత మార్కెట్‌పై దృష్టి పెట్టి.. జుట్టు, చర్మ అవసరాలకు అనుగుణంగా కొత్త ఉత్పత్తులను అభివృద్ధి చేస్తామని తెలిపారు. కాగా ప్రియాంక చోప్రా బ్రాండ్ క్రియేటివ్ డైరెక్టర్‌గా కొనసాగుతారని వెల్లడించారు.

### చారిత్రక కనిష్ఠస్థాయికి పడిపోయిన విలువ

**ముంబై :** దేశీయ కరెన్సీ విలువ మరింత కరిగిపోయింది. డాలర్‌తో పోలిస్తే మారకం విలువ చారిత్రక కనిష్ఠ స్థాయికి జారుకున్నది. ఫారెక్స్ మార్కెట్ ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే కరెన్సీ విలువ 20 పైసలు కోల్పోయి ఆల్‌టైంకు కనిష్ఠ స్థాయి 94.88కి పడిపోయింది. ఇంధన ధరలు భగ్గుమనడంతో రూపాయితోపాటు ఇతర కరెన్సీలు తీవ్ర హెచ్చుతగ్గుదలకు లోనయ్యాయని ఫారెక్స్ డీలర్ వెల్లడించారు. దీనికి తోడు దేశీయ ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ పెట్టుబడిదారులు భారీగా నిధులను తరలించుకుపోవడం కూడా రూపాయి పతనానికి ఆజ్యంపోశాయి. బ్యారెల్ క్రూడాయిల్ ధర 115 డాలర్ల పైకి చేరుకోవడంతో దేశీయ దిగుమతుల భారం మరింత పెరగనున్నదని, అలాగే పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు కూడా ఆందోళనను మరింత పెంచిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా పరిస్థితులు అంతా ఆశాజనకంగా లేకపోవడంతో అమెరికా ఫెడరల్ రిజర్వు ఈసారి ద్రవ్యపరపతి సమీక్షలో కీలక వడ్డీరేట్లను యథాతథంగా ఉంచే అవకాశాలుండటం కూడా పెట్టుబడిదారుల్లో సెంటిమెంట్‌ను నీరుగార్చిందని పేర్కొన్నారు. 94.79 వద్ద ప్రారంభమైన డాలర్-రూపీ ఎక్స్చేంజ్ రేటు చివరకు 20 పైసల నష్టంతో 94.88 వద్దకు పడిపోయింది.

# అదానీ పవర్ మెరుపులు..
# మెరిపించిన ప్రాఫిట్



**న్యూఢిల్లీ:** ప్రయివేట్ రంగ విద్యుత్ దిగ్గజం అదానీ పవర్ గత ఆర్థిక సంవత్సరం(2025--26) చివరి త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. జనవరి--మార్చి(క్యూ4)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 64 శాతం జంప్‌చేసి రూ. 4,271 కోట్లను అధిగమించింది. ఆదాయంలో వృద్ధి, తగ్గిన పన్ను వ్యయాలు ఇందుకు దోహదపడ్డాయి. అంతక్రితం ఏడాది(2024--25) ఇదే కాలంలో కేవలం రూ. 2,599 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 14,535 కోట్ల నుంచి రూ. 15,989 కోట్లకు ఎగసింది. మార్చితో ముగిసిన పూర్తి ఏడాదికి రూ. 12,971 కోట్ల నికర లాభం ఆర్జించింది. 2024--25లో రూ. 12,750 కోట్ల లాభం అందుకుంది. 2026 మార్చి31కల్లా మహన్(1,600 మెగావాట్లు), రాయ్‌పూర్ (1,600 మెగావాట్లు), రాయ్‌గఢ్(1,600 మెగావాట్లు) రెండో దశల పనులు 86--47 శాతం మధ్య పూర్తయినట్లు కంపెనీ వెల్లడించింది. సొంత అనుబంధ కంపెనీ కోబ్రా పవర్ 1320 మెగావాట్ల రెండో దశ ఈ ఆర్థిక సంవత్సరం(2026--27)లో పూర్తికాగలదని పేర్కొంది. 2031--32కల్లా 23.7 గిగావాట్ల థర్మల్ విద్యుత్ సామర్థ్యాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. గతేడాది క్యూ4లో మహారాష్ట్ర విద్యుత్ బోర్డు నుంచి 25ఏళ్లపాటు 1,600 మెగావాట్ల విద్యుత్ సరఫరాకు ఎల్‌వోఏను అందుకుంది.

## ఐటీ రంగాన్ని మార్చనున్న ఏఐ: ఇన్ఫోసిస్ సీఈఓ



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై పలువురు ప్రముఖులు స్పందిస్తూనే ఉన్నారు. తాజాగా ఇన్ఫోసిస్ సీఈఓ సలీల్ పరేఖ్ తన అభిప్రాయం వెల్లడించారు. కృత్రిమ మేధస్సు.. భారతదేశ ఐటీ రంగంలో చాలా పెద్ద మార్పులను తీసుకురానుంది. అయితే, ఈ మార్పులు ఉద్యోగాలను తగ్గించవని, ప్రతిగా మరిన్ని అవకాశాలను సృష్టిస్తాయని ఆయన స్పష్టం చేశారు. భారతీయ ఐటీ కంపెనీలు ఇప్పటివరకు.. ఎక్కువగా కొత్తగా కాలేజీ నుంచి వచ్చిన యువతను పెద్ద సంఖ్యలో నియమించుకొని, అనుభవజ్ఞులను తక్కువగా ఉంచే పిరమిడ్ నిర్మాణాన్ని అనుసరించాయి. కానీ ఏఐ ప్రభావంతో ఈ నిర్మాణం "డైమండ్" ఆకారంగా మారవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. అంటే.. మధ్యస్థ, ఉన్నత నైపుణ్యాలు కలిగిన నిపుణుల అవసరం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. ఈ పరిణామం ఒక్కసారిగా జరిగేది కాదు. ఉదాహరణకు.. గత ఆర్థిక సంవత్సరంలో ఇన్ఫోసిస్ 20,000 మంది కొత్త గ్రాడ్యుయేట్లను నియమించగా, ఈ సంవత్సరం కూడా దాదాపు అదే స్థాయిలో నియామకాలు కొనసాగనున్నాయి. దీన్నిబట్టి చూస్తే.. ఇన్ఫోసిస్ కంపెనీ ఇప్పటికే ఏఐ ఆధారిత భవిష్యత్తుకు తగిన విధంగా తన వ్యూహాలను మార్చుకుంటోందని తెలుస్తోంది. కొత్తగా చేరే ఉద్యోగులకు కంపెనీ సాధారణ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌తో పాటు, ఫౌండేషన్ మోడల్ టూల్స్‌పై కూడా శిక్షణ ఇస్తోంది. సీఈఓ సలీల్ పరేఖ్ ప్రకారం.. ఏఐ సేవలలో సుమారు 300 బిలియన్ డాలర్ల మార్కెట్ అవకాశం ఉంది. ఇన్ఫోసిస్ తన సేవలను విస్తరించడమే కాకుండా, ఇప్పటికే ఉన్న సేవల్లో ఏఐని సమీకరిస్తోంది. దీనివల్ల కస్టమర్లు తమ వ్యాపారాన్ని మరింత విస్తరించుకునే అవకాశాలు పొందుతున్నారు.

## స్పోర్ట్స్

# భారత టెన్నిస్‌లో జెన్నీ సంచలనం..
# సానియా మిర్జా 'ఆల్‌టైమ్ రికార్డు' బ్రేక్..!



భారత టెన్నిస్‌లో కొత్త తార దూసుకొచ్చింది. మహిళల సింగిల్స్‌లో టెన్నిస్‌లో జెన్నీ కనబర్ చరిత్రాత్మక విజయం సాధించింది. ఢిల్లీలో జరుగుతున్న అంతర్జాతీయ మహిళల టెన్నిస్‌లో దుమ్మురేపిన జెన్నీ క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. తద్వారా ప్రొఫెషన్ టెన్నిస్‌లో క్వార్టర్ ఫైనల్ చేరిన అతి చిన్న వయస్కురాలిలైన భారతీయురాలిగా రికార్డు పుస్తకాల్లో చోటు సంపాదించింది. 14 ఏళ్ల 5 నెలల వయసులోనే ఈ ఘనత సొంతం చేసుకున్న జెన్నీ లెజెండ్ సానియా మిర్జా రికార్డును అధిగమించింది. సరిగ్గా 25 ఏళ్ల క్రితం సానియా మిర్జా ఐటీఎఫ్‌డబ్ల్యూలో క్వార్టర్ ఫైనల్ చేరి రికార్డు నెలకొల్పింది. అప్పటి నుంచి ఈ ఘనత సాధించిన అతి పిన్న వయస్కురాలిగా రికార్డు అమె పేరిటే ఉంది. ఇన్నేళ్లుగా చెక్కుచెదరని సానియా రికార్డును జెన్నీ బద్ధలు కొట్టింది. రెండో అంతర్జాతీయ టోర్నమెంట్‌లోనే సత్తా చాటిన తను... 16వ రౌండ్‌లో సందీప్తి సింగ్ రావును 6-3, 7-5తో ఓడించి క్వార్టర్స్‌లో అడుగుపెట్టింది. ఈ ఏడాది ఆరంభంలోనే ఆస్ట్రేలియన్ ఓపెన్ అండర్ -14 టైటిల్ గెలుపొందిన తొలి భారతీయురాలిగా చరిత్ర సృష్టించిన జెన్నీ ఇప్పుడు సానియాను అధిగమించడం విశేషం. టీనేజ్‌లోనే సంచనల విజయాలతో అబ్బురపరుస్తున్న ఈ అమ్మాయి టెన్నిస్‌లో భారత మరో ఆశాకిరణంగా ఎదుగుతోంది.

**చిన్న వయస్కురాళ్లు వీళ్లే..**

జెన్నీ కనబర్ -- 14 ఏళ్ల 5 నెలలు.
సానియా మిర్జా -- 14 ఏళ్ల 5నెలల 11 రోజులు.
అంకిత బాంబ్రీ -- 14 ఏళ్ల 8 నెలలు.
తారా అయ్యర్ -- 5 ఏళ్ల 10 నెలలు.
ఇషా లఖానీ -- 15 ఏళ్ల.
రుతుజా భొసాలే -- 15 ఏళ్ల 2 నెలలు.
సనా బాంబ్రీ -- 15 ఏళ్ల 2 నెలలు.
మాయా రాజేశ్వరన్ రేవతి -- 15 ఏళ్ల 6 నెలలు.
శ్రుతి అహ్లావత్ -- 15 ఏళ్ల 7 నెలలు.
పార్థసారథి అరుణ్ ముండే -- 15 ఏళ్ల 7 నెలలు.
మహక్ జైన్ -- 15 ఏళ్ల 18 నెలలు.

### ఎంగిడి వచ్చినా 'కీలక మ్యాచ్'కు దూరమే..
### షాక్‌లో ఢిల్లీ క్యాపిటల్స్..!





పంతొమ్మిదో సీజన్‌లో అనూహ్యగా ఆస్పత్రి పాలైన లుంగి ఎంగిడి ఫిట్‌నెస్ సాధించాడు. ఫీల్డింగ్ చేస్తూ కిందపడి పల్లీ కొట్టిన ఎంగిడి తల గాయం నయమవ్వడంతో మళ్లీ ఆటకు సిద్ధమయ్యాడు. మ్యాచ్ కోసం ఈ సఫారీ పేసర్ ఢిల్లీ క్యాపిటల్స్ స్క్వాడ్‌లో చేరాడు. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా ఫ్రాంచైజీ వెల్లడించింది. 'ఎంగిడి వచ్చేశాడు. స్క్వాడ్‌తో కలిశాడు' అని ఎక్స్‌లో వీడియో పోస్ట్ చేసింది ఢిల్లీ యాజమాన్యం. ఐపీఎల్-19లో కంకషన్‌కు గురైన ఎంగిడి పూర్తిగా కోలుకొని ఢిల్లీ క్యాపిటల్స్ స్క్వాడ్‌తో కలిశాడు. ఈ విషయాన్ని ఢిల్లీ పేసర్ కైలీ జేమీసన్ 'ఎంగిడి తిరిగొచ్చాడు. మళ్లీ అతడు ఆడేందుకు సిద్ధమవుతున్నాడు' అని చెబుతున్న వీడియోను ఎక్స్‌లో పోస్ట్ చేసింది యాజమాన్యం. ఫ్రాంచైజీ పంచుకున్న ఆ వీడియోలో ఎంగిడి బౌలింగ్ సాధన చేస్తున్నాడు. అయితే.. ఎంగిడి వచ్చినా ఫ్రాంచైజీ మాత్రం ఒకింత అసంతృప్తితో ఉంది. ఎందుకంటే.. మే 1వ తేదీన రాజస్థాన్ రాయల్స్‌తో మ్యాచ్‌కు ఈ స్పీడ్‌స్టర్ అందుబాటులో ఉండడు. ఎందుకంటే.. ఐసీసీ నియమావళి ప్రకారం కంకషన్‌కు గురైన ఆటగాడికి కనీసం ఏడు రోజులు విశ్రాంతినివ్వాలి. కానీ, ఎంగిడి కంకషన్‌తో మైదానం వీడి మే 1 నాటికి ఆరు రోజులు అవుతుంది. కాబట్టి. తదుపరి మ్యాచ్‌కు ఎంగిడి జట్టు సెలక్షన్‌కు అందుబాటులో ఉండనున్నాడు. ఢిల్లీ తరఫున ఈ సీజన్‌లో గొప్పగా రాణిస్తున్న ఎంగిడి 6 మ్యాచుల్లో 7 వికెట్లు పడగొట్టాడు. ఇప్పటివరకూ ఆడిన 8 మ్యాచుల్లో మూడే విజయాలతో ఏడో స్థానంలో కొనసాగుతున్న ఢిల్లీ.. మే 1 న రాజస్థాన్‌ను ఓడిస్తే ప్లే ఆఫ్స్ ఆశలు సజీవంగా ఉంటాయి. కానీ, కీలకమైన ఈ మ్యాచ్‌కు ఎంగిడి దూరమవ్వడంతో ఢిల్లీ షాక్‌లో ఉండిపోయింది.

## టీ20 సిరీస్ కూడా లంకదే..!



మూడు మ్యాచ్‌ల వన్డే, టీ20 సిరీస్‌ల కోసం బంగ్లాదేశ్‌లో పర్యటిస్తున్న శ్రీలంక మహిళల క్రికెట్ జట్టు, తొలుత వన్డే సిరీస్‌ను 2-1 తేడాతో.. తాజాగా టీ20 సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలుండగానే 2-0 తేడాతో కైవసం చేసుకుంది. సిల్హెట్ వేదికగా ఇవాళ (ఏప్రిల్ 30) జరిగిన రెండో టీ20లో శ్రీలంక 21 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక.. హర్షిత సమరవిక్రమ (49), కెప్టెన్ చమారీ ఆటపట్టు (42) రాణించడంతో నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 154 పరుగులు చేసింది. మిగతా బ్యాటర్లలో ఇమేషా దులాని 27, నిలాక్షి డిసిల్వ 22 (నాటౌట్), హాసిని పెరీరా 9 పరుగులు చేశారు. బంగ్లా బౌలర్లలో ఫరిహా త్రిస్న, సుల్తానా ఖాతూన్, నహిద అక్తెర్, రితూ మోనీ తలో వికెట్ తీశారు. అనంతరం లక్ష్య ఛేదనలో తడబడిన బంగ్లా బ్యాటర్లు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 133 పరుగులకే పరిమితమయ్యారు. షర్మిన్ అక్తెర్ (44 నాటౌట్) బంగ్లాను గెలిపించేందుకు విఫలయత్నం చేసింది. ఆమెకు మిగతా బ్యాటర్ల నుంచి సహకారం లభించలేదు. ఓపెనర్లు దిలారా అక్తెర్ 23, జుయారియా ఫిర్దోస్ 29 పరుగులు చేసినా, ఆతర్వాత వచ్చిన బ్యాటర్లు చేతులెత్తేశారు. కెప్టెన్ నిగార్ సల్తానా 7, షోర్నా అక్తెర్ 12, శోభన మోస్త్రి డకౌటయ్యారు. రితూ మోనీ 9 పరుగులతో అజేయంగా నిలిచింది. లంక బౌలర్లలో కవిష దిల్హారి 2 వికెట్లు తీయగా.. మిథాలీ అయోధ్య మినహా మిగతా బౌలర్లంతా వికెట్లు తీయలేకపోయినా పొదుపుగా బౌలింగ్ చేశారు. ఈ సిరీస్‌లోని నామమాత్రపు మూడో టీ20 మే 2న ఇదే సిల్హెట్ వేదికగా జరగనుంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com